ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి
vaarthasandhya@gmail.com

RNI TGTEL/25/A5065

vaartha sandhya
# వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు



SEGGEM KIRAN KUMAR
EDITOR & MD
VAARTHA SANDHYA , CM NEWS TV

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com సంపుటి : 01 సంచిక : 136 సోమవారం 04 - 05 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజిలు : 08 వెల : 6/-

Published From : Rangareddy e - paper.vaarthasandhya.com VOLUME : 01 Issue : 136 Monday 04 - 05 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

# సిద్దిపేటలో రెచ్చిపోతున్న రేషన్ బియ్యం మాఫియా

- రామారం కేంద్రంగా భారీ దందా దాడులకూ లొంగని అక్రమ రవాణా
- కొంతమంది అధికారుల కనుసైగల్లోనే అక్రమ దందా?
- పేదల బియ్యం పై మాఫియా దందా
- దాడులు జరిగినా 'డోంట్ కేర్' అంటున్న మాఫియా
- దాదాపు 500 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం
- దాడుల సమాచారం ముందుగానే లీక్ అవుతుందా?
- కఠిన చర్యలు కోరుతున్న ప్రజలు






**హైదరాబాద్/సిద్దిపేట, మే 03 (వార్త సంధ్య) :**

తెలంగాణలో పేదలకు ఉచితంగా అందాల్సిన రేషన్ బియ్యం అక్రమార్కులకు 'బంగారు గనిగా' మారింది. ముఖ్యంగా సిద్దిపేట జిల్లాలో ఈ దందా రోజురోజుకు పెరుగుతూ అధికార యంత్రాంగానికే సవాల్‌గా మారుతోంది. రాయపోలు మండలంలోని రామారం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ సాయి మహదేవ రైస్ ఇండస్ట్రీ ఈ అక్రమ రేషన్ బియ్యం వ్యాపారానికి కేంద్రబిందువుగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**భారీ దాడి 500 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం**

తాజాగా అందిన పక్కా సమాచారంతో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్మెంట్ టాస్క్‌ఫోర్స్ (సివిల్ సప్లై) అధికారులు భారీ దాడులు నిర్వహించారు. డీఎస్పీ వెంకటేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆపరేషన్‌లో, రత్నాకర్ నిర్వహిస్తున్న గోదాంలో దాదాపు 500 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా నిల్వ ఉంచిన గోదాములను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు.అయితే ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ఇదే మిల్లు యజమాని రత్నాకర్ గోదాంలో ఇలాగే భారీగా బియ్యం పట్టుబడినట్లు సమాచారం. కేసులు నమోదైనా, మాఫియా కార్యకలాపాలు ఆగకపోవడం గమనార్హం.

**దాడులు చేస్తున్నా మార్పు లేకపోవడం**

విజిలెన్స్, టాస్క్‌ఫోర్స్ టీములు తరచూ దాడులు చేస్తున్నప్పటికీ, జిల్లాలో అక్రమ రేషన్ బియ్యం రవాణా తగ్గుముఖం పట్టడం లేదు. ఐదు టీములు ఉన్నప్పటికీ, కేవలం ఒకటి లేదా రెండు టీములే సక్రియంగా పని చేస్తున్నాయని, మిగతా టీములు ఎందుకు మౌనం వహిస్తున్నాయో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.స్థానికుల అభిప్రాయం ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా సమన్వయంతో దాడులు జరిగితే కోట్ల రూపాయల అక్రమాన్ని అరికట్టవచ్చని చెబుతున్నారు. కానీ అలా జరగకపోవడం వెనుక కారణాలు ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది.

**అధికారుల పాత్రపై అనుమానాలు**

ఈ అక్రమ దందా ఇంత పెద్ద ఎత్తున సాగుతుండటానికి కొంతమంది అధికారుల సహకారం ఉందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దాడులు జరగబోతున్నాయని ముందుగానే సమాచారం లీక్ అవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. దాంతో మాఫియా సభ్యులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుని తప్పించుకుంటున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.దాడుల సమయంలో జిల్లా సివిల్ సప్లై అధికారిణి (డీసీఎస్ఓ), డిస్ట్రిక్ట్ మేనేజర్ (డీఎం) హాజరు కాకపోవడం కూడా అనుమానాలకు తావిస్తోంది. గోదాముల్లో పెద్ద ఎత్తున గోనె సంచులు కనిపించినప్పటికీ, ఉన్నతాధికారుల స్పందన లేకపోవడం ప్రశ్నలను రేకెత్తిస్తోంది.

**పోలీసుల నిర్లక్ష్యమా?**

స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోనే ఈ అక్రమ రవాణా జరుగుతుండటం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పోలీసులకు ఈ విషయం తెలియదా? లేక తెలిసినా చర్యలు తీసుకోవడంలో అంతర్యమేమిటన్న ప్రశ్నలు ప్రజల్లో ఉత్పన్నమవుతున్నాయి. కొంతమంది పోలీసులు, సివిల్ సప్లై అధికారులు మాఫియాతో చేతులు కలిపారనే అనుమానాలు బలపడుతున్నాయి.





**పేదల హక్కులపై మాఫియా దాడి**

రేషన్ బియ్యం పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న కీలక ఆహార భద్రతా పథకం. అయితే ఈ బియ్యాన్ని అక్రమంగా మళ్లించి లాభాల కోసం వినియోగించడం పేదల హక్కులను హరించడం వంటిదని సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ దందా కొనసాగితే నిజంగా అర్హులైన వారికి బియ్యం అందకపోవచ్చని హెచ్చరిస్తున్నారు.

**కఠిన చర్యలపై డిమాండ్**

ఈ నేపథ్యంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ తక్షణమే జోక్యం చేసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పునరావృతంగా నేరాల్లో పాల్గొంటున్న వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని కూడా కోరుతున్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, అక్రమ రేషన్ బియ్యం మాఫియాను పూర్తిగా అరికట్టాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. లేదంటే పేదల ఆహార భద్రతపై తీవ్రమైన ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.మొత్తానికి సిద్దిపేట జిల్లాలో అక్రమ రేషన్ బియ్యం దందా అడ్డుకట్ట లేకుండా సాగుతుండటం ఆందోళనకర విషయం. దాడులు జరిగినా మార్పు కనిపించకపోవడం, అధికారుల పాత్రపై అనుమానాలు, మాఫియా ధైర్యంగా వ్యవహరించడయ్యశ్రీశ్రీ ఇవి కలిపి పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకుని ఈ దందాను పూర్తిగా అరికట్టాల్సిన అవసరం అత్యవసరం.

# సీఎం, మంత్రులు రోడ్లపై తిరగలేరు

- రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ
- ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని కేటీఆర్ ఆరోపణ
- సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఘాటైన బహిరంగ లేఖ
- జీవో 7ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్
- 10 వేల కోట్ల బకాయిలు చెల్లించకుండా పథకానికి ఎసరు పెడుతున్నారని విమర్శ
- విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరిక




**వార్త సంధ్య, హైదరాబాద్, మే 03 :**

తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంపై రాజకీయ దుమారం చెలరేగింది. ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘాటైన బహిరంగ లేఖ రాశారు. ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో 7ను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని అన్నారు. సీఎం, మంత్రులు రోడ్లపై తిరగలేరని ఆయన హెచ్చరించారు.రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చారని కేటీఆర్ తన లేఖలో తీవ్రస్థాయిలో విమర్శించారు. "ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 7 ముమ్మాటికీ ఫీజుల పథకానికి పాతరేసేందుకు చేస్తున్న కుటిల ఎత్తుగడ. దీనివల్ల 14 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుంది. ఇది నిరుపేద విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేసే వెన్నుపోటు చర్య" అని కేటీఆర్ అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ఈ జీవోను వెంటనే వెనక్కి తీసుకుని, విద్యార్థి లోకానికి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని కేసీఆర్ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా కొనసాగించిందని గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఈ పథకానికి గ్రహణం పట్టిందని విమర్శించారు. గత రెండున్నరేళ్లుగా సుమారు 10 వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలను చెల్లించలేదని, ఇప్పుడు విద్యార్థుల ఖాతాల్లో నేరుగా డబ్బులు వేస్తామంటే ఎవరూ నమ్మరని కేటీఆర్ అన్నారు. బకాయిలు పేరుకుపోవడంతో 2500కు పైగా కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. నిధులు అడిగిన వారిని - మిగతా 2 లో



## హైదరాబాదులో డ్రంక్ అండ్ డ్రైవ్

## 700 మందికి పైగా దొరికారు!

- హైదరాబాద్, సైబరాబాద్ పరిధిలో వారాంతపు స్పెషల్ డ్రైవ్
- మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 700 మందికి పైగా పట్టివేత
- హైదరాబాద్‌లో 445, సైబరాబాద్‌లో 283 మందిపై కేసులు
- పట్టుబడిన వారందరినీ కోర్టులో హాజరు పరుస్తామని పోలీసుల వెల్లడి
- తాగి ప్రమాదాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

**వార్త సంధ్య, హైదరాబాద్, మే 03 :**

హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో వారాంతంలో నిర్వహించిన స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భారీ సంఖ్యలో మందుబాబులు పట్టుబడ్డారు. రెండు కమిషనరేట్లలో కలిపి మొత్తం 728 మంది - మిగతా 2 లో



## ఆకివీడు రామాలయం పునర్నిర్మాణం

- శంకుస్థాపన చేసిన డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు
- పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో రామాలయ పునర్నిర్మాణం
- డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు చేతుల మీదుగా భూమిపూజ
- గత వివాదాల నేపథ్యంలో భారీ పోలీసు బందోబస్త్ ఏర్పాటు
- ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఆలయ నిర్మాణం పూర్తి చేస్తామని రఘురామ స్పష్టీకరణ
- కృష్ణశిలతో 800 ఏళ్లు నిలిచేలా ఆలయాన్ని నిర్మిస్తామని వెల్లడి

**వార్త సంధ్య, అమరావతి, మే 03 :**

పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో కొంతకాలంగా వివాదాలకు కేంద్ర బిందువైన రామాలయ పునర్నిర్మాణ పనులకు ఆదివారం శంకుస్థాపన జరిగింది. భారీ పోలీసు బందోబస్త్ మధ్య, వేలాది మంది భక్తుల సమక్షంలో ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు,ఆయన అర్ధాంగి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం 7:14 గంటలకు నిర్ణయించిన ముహూర్తానికి శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ, ఆలయ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి కొందరు కోర్టుకు వెళ్లారని, ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కృష్ణశిలతో సుమారు 800 ఏళ్లు చెక్కుచెదరని విధంగా ఆలయాన్ని - మిగతా 2 లో

# సంపాదకీయం

## అక్షరాలా నిప్పుల కొలిమి



ప్రతియేటా ఇంచుమించు మే నెల మొదటి వారానికిగానీ ఉగ్రరూపం దాల్చని మార్తాండుడు ఈసారి ఫిబ్రవరి నెలాఖరునాటికే చెలరేగడం మొదలెట్టాడు. ముందే రావటం, దీర్ఘకాలం తిష్టవేయటం కొన్నాళ్లుగా కనబడుతున్నా ఈ స్థాయిలో ఎండలు మండిపోవటం ఇదే తొలిసారి. మన దేశంలో రుతువులు గతి తప్పి చాన్నాళ్లయింది. గతంలో పొద్దుటిపూట ఒక రకం, రాత్రికి మరో రకం వాతావరణం దర్శనమిచ్చేవి. ఎంత ఎండాకాలమైనా రాత్రికి ఎటునుంచో వచ్చి చల్లని గాలులు తాకేవి. సేదతీర్చేవి. ఇప్పుడు రాత్రింబగళ్లు తేడా లేదు. వేడిగాలుల వెనకే హఠాత్తుగా వాతావరణం మారి, జల్లులు మొదలై వడగళ్లు పడటం రివాజుగా మారింది. అటు తర్వాత కాసేపటికే ఉక్కబోత మొదలవుతోంది. ప్రకృతికి సంబంధించినంతవరకూ ఉత్తర దక్షిణాలన్న తేడా... మధ్య, పశ్చిమ భారత్‌లన్న వ్యత్యాసం లేదు. వాతావరణ శాస్త్రజ్ఞులు చెబుతున్నదాన్నిబట్టి ప్రస్తుతం 23 రాష్ట్రాలకు వడగాడ్పుల తాకిడి ఉంది. అందులో డజనుకుపైగా తీవ్ర వడగాడ్పులను చవిచూస్తున్నాయి.వందలాది నగరాలు భరించలేనంత ఉక్కబోతతో విలవిల్లాడుతున్నాయి. అయితే దక్షిణ ద్వీపకల్ప ప్రాంతం, ఈశాన్య రాష్ట్రాలూ ఇప్పటికైతే ఈ సమస్యకు దూరంగా ఉంటున్నాయి. కానీ పర్యావరణంలో వస్తున్న మార్పుల పర్యవసానంగా భవిష్యత్తులో ఇవి సైతం భానుడి ప్రతాపాన్ని చవిచూడకతప్పదని వాతావరణ శాస్త్రవేత్తలు జోస్యం చెబుతున్నారు. సాధారణ ఉష్ణోగ్రతలకన్నా కనీసం 5 డిగ్రీల సెల్సియస్ ఎక్కువుంటే, అది వరసగా రెండ్రోజులు కొనసాగితే వడగాడ్పులు వీస్తున్నట్టు లెక్కేస్తారు. అది 7 డిగ్రీల సెల్సియస్‌కి మించి పెరిగితే తీవ్ర వడగాడ్పులుగా పరిగణిస్తారు. ఒక ప్రాంతం మైదానమా, కొండలతో ఉందా అనే అంశాన్ని కూడా ఈ విషయంలో పరిగణనలోకి తీసుకుంటారు. బొంబాయి ఐఐటీ ఇటీవల చేసిన అధ్యయనంలో గంగాసింధు మైదానం (ఉత్తర భారతం)లో వేడిగాలులకు స్థానిక నేలలు, ఇతర వాతావరణ పరిస్థితులు కారణమని తేల్చింది. వెలుపలినుంచి వచ్చే వేడిగాలులే ఇందుకు దోహదపడుతున్నాయన్న అభిప్రాయాన్ని తోసిపుచ్చింది. వాతావరణంలో గ్రీన్‌హౌస్ వాయువుల సాంద్రత పెరగడంతో వేడిగాలులు భూ ఉపరితలానికి దగ్గరగా ఉండిపోతున్నాయి. నగరాల్లోని కాంక్రీట్ కట్టడాలు, తారురోడ్లు పగలంతా తీవ్ర ఉష్ణోగ్రతను స్వీకరించి, రాత్రికి సైతం సెగలు కక్కుతూనేవుంటున్నాయి. అందుకే ఇంతచేటు తీవ్రత!వరదలు, తుపానులు, భూకంపాల్లాగే వడగాడ్పులు కూడా ప్రకృతి వైపరీత్యమే. కానీ ప్రభుత్వాలు ఒప్పుకోవు. వడగాడ్పులవల్ల ఏటా వందలాది మరణాలు సంభవిస్తున్నా, ఆ విధంగా లెక్కేయటానికి తగిన విధానం రూపొందలేదు. సాధారణంగా శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీల ఫారన్‌హీట్ లేదా అంతకన్నా ఎక్కువకు చేరి, శరీరంలో చెమట పట్టడం ఆగిపోయి చర్మం పొడిబారి ఎర్రగా మారితే, స్పృహ కోల్పోవటం లేదా మతిస్థిమితం తప్పడం, మూర్ఛరావడం వంటివి కనబడితే వడగాడ్పు మరణమని చెబుతారు.వీటికితోడు బాధితుడున్న ప్రాంతంలో వడగాలుల హెచ్చరిక ఉందా, అతను మరణించటానికి ముందు ఎండలో పనిచేశాడా లేదా అనేవి కూడా చూస్తారు. ఆ తర్వాతే వడగాడ్పు మరణంగా నిర్ధారిస్తారు. గుండెజబ్బు వగైరాలున్నా, వృద్ధాప్యంలో ఉన్నా ఆ జాబితాలో లెక్కేయరు. ఈ విషయంలో ప్రభుత్వాల వైఖరి మారాలి. వేసవిలో మరణాల రేటు గత కొన్నేళ్లలో ఎలావుందో చూసే విధానాన్ని అంతర్జాతీయంగా అనుసరిస్తున్నప్పుడు మనం మాత్రం ఎందుకు ఆ కొలమానాన్ని తీసుకోవటం లేదు?పదహారో ఆర్థిక సంఘం నిరుడు ఇచ్చిన నివేదికలో వడగాడ్పుల్ని, పిడుగుపాటుల్ని కూడా ప్రకృతి విపత్తులుగా పరిగణించాలని కోరింది.చాలా రాష్ట్రాలు ఎన్నో ఏళ్లుగా ఈ విషయంలో డిమాండ్ చేస్తున్నాయి. అలా లెక్కేస్తే అందుకు సంబంధించిన నిధుల్ని సహాయ కార్యక్రమాల కోసం వ్యయం చేయటానికి, బాధితులకు తక్షణ సాయం అందించటానికి వీలవుతుంది. వడగాడ్పులున్న ప్రాంతాల్లో భవన నిర్మాణం, సాగుపనుల సమయాలను మార్చటానికి, విద్యాసంస్థలు, కార్యాలయాల పనివేళల్ని సవరించటానికి వీలవుతుంది. అందుకే ప్రభుత్వాలు తక్షణం కదలాలి. అవసరమైన కార్యాచరణ రూపొందించాలి. జనం ప్రాణాలు కాపాడాలి.

## భానుడి భగభగల నుంచి ఉపశమనం

మొదటిపేజీ తరువాయి - రాశులు. కోనసీమ జిల్లా పరిధిలో ఎక్కడ చూసినా ఇవే దృశ్యాలు కనిపిస్తున్నాయి. రెండు రోజులుగా సమీప జిల్లాలలో చిన్నపాటి వానలు పడుతుండడంతో జిల్లా రైతులు చేతికొచ్చిన వరి పంటను కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడ్డారు. యంత్రాలతో కోసిన ధాన్యాన్ని కళ్లాల్లో ఆరబెట్టారు. వర్ష సూచనలు కనపడటంతో రాశులుగా పోగుచేశారు. తడవకుండా టార్పాలిన్లు కప్పి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆరుదలకు వచ్చిన ధాన్యాన్ని సంచుల్లో నింపి సురక్షిత ప్రాంతాల్లో భద్రపరుస్తున్నారు.మరోవైపు ఛత్తీస్‌గఢ్ నుంచి కోమరీన్ వరకు తెలంగాణ, ఏపీ, తమిళనాడు మీదుగా సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లా, పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు విశాఖ వాతావరణ కేంద్రం



తెలిపింది.గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల, మరికొన్నిచోట్ల 70 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. మరోవైపు ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా వందకిపైగా మండలాల్లో వడగాలుల ప్రభావం తీవ్రంగా ఉంది. ఎండ తీవ్రత, ఉక్కపోతతో జనం ఇబ్బందులు పడుతున్నారు.ప్రస్తుతానికి వడగాడ్పులు లేకపోయినా ముందు ముందు తీవ్రంగా వీచే అవకాశం ఉంది. దీనివల్ల వడదెబ్బలు తగిలే ప్రమాదం లేకపోలేదు. రాష్ట్రంలో 2023లో 833, 2024లో 4,444, 2025లో 5,154 చొప్పున వడదెబ్బ కేసులు నమోదయ్యాయి. 2025లో అత్యధికంగా ఏలూరు జిల్లాలో 1,284, కృష్ణా జిల్లాలో 1,214, విశాఖలో 1,089, కడప-325, పల్నాడు జిల్లాలో 268 చొప్పున వడదెబ్బ కేసుల నమోదయ్యాయి.ఈ ఏడాది వేసవి తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన సమయం వచ్చిందని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని మరోవైపు ప్రభుత్వం వేసవి కార్యాచరణను సిద్ధం చేసింది. ఇప్పటికే వైద్యారోగ్య శాఖ అప్రమత్తమైంది. ఆస్పత్రుల వారీగా ఓఆర్ఎస్‌ప్యాకెట్లు, మందులను సిద్ధంగా ఉంచింది.

## విద్యుత్ కోతలు ఉండవు



మొదటిపేజీ తరువాయి - విద్యుత్ వినియోగదారులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది.రాష్ట్రంలో వేసవి డిమాండ్ ఎంత పెరిగినా విద్యుత్ కోతలు విధించడానికి వీల్లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. అధికారికంగా గానీ, అనధికారికంగా గానీ ఎక్కడా కరెంట్ పోకూడదని ఆయన స్పష్టం చేశారు. తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి విద్యుత్తు సంస్థల ఛైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్లతో (సీఎండీలు) మంత్రి నిన్న టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. వేసవిలో విద్యుత్ సరఫరా పరిస్థితిపై సమీక్షించారు. రాష్ట్రంలో సరిపడా విద్యుత్ అందుబాటులో ఉందని చెబుతున్నప్పటికీ, కొన్ని ప్రాంతాల నుంచి ఫిర్యాదులు ఎందుకు వస్తున్నాయని మంత్రి అధికారులను ప్రశ్నించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ.. అధిక వేడి కారణంగా ట్రాన్స్‌ఫార్మర్లు ఫెయిల్ అవ్వడం, అకాల వర్షాలతో సాంకేతిక సమస్యలు తలెత్తడం వల్ల కొన్నిచోట్ల స్థానికంగా అంతరాయాలు ఏర్పడుతున్నాయని వివరించారు.కారణం ఏదైనా ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని మంత్రి సూచించారు. తాత్కాలికంగా సమస్యలు వచ్చినా యుద్ధప్రాతిపదికన స్పందించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు.

## భారత్ అతి పెద్ద ఉపగ్రహం 'మిషన్ దృష్టి' విజయవంతం

మొదటిపేజీ తరువాయి - కదలికలను ఇట్టే పసిగట్టే ఈ శాటిలైట్, ఇప్పుడు పాకిస్థాన్, చైనాలకు కొత్త తలనొప్పిగా మారబోతోంది. మిషన్ దృష్టి విజయవంతం కావడంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.190 కిలోల బరువున్న 'మిషన్ దృష్టి'ని బెంగళూరుకు చెందిన ప్రైవేట్ స్టార్టప్ సంస్థ 'గెలాక్సీఐ' రూపొందించింది. భారత ప్రైవేట్ కంపెనీ నిర్మించిన ఇప్పటివరకు అతి పెద్ద ఉపగ్రహంగా నిలిచింది. ఇది ఆప్టోసార్ అనే ప్రత్యేక హైబ్రిట్ వ్యవస్థ. అందులో ఎలక్ట్రో-ఆప్టికల్ (ఈఓ) , సింథటిక్ ఎపర్చర్ రాడార్ (ఎస్ఏఆర్) సెన్సర్ల సాంకేతికతతో పనిచేస్తుంది. ప్రపంచ అంతరిక్ష చరిత్రలో ఈ తరహా టెక్నాలజీతో పనిచేసే మొట్టమొదటి ఉపగ్రహం ఇదే కావడం విశేషం. సాధారణ ఉపగ్రహాలు కేవలం వెలుతురు ఉన్నప్పుడు మాత్రమే స్పష్టమైన చిత్రాలను తీయగలవు. అయితే 'మిషన్ దృష్టి' మాత్రం పగలు, రాత్రి అనే తేడా లేకుండా వాతావరణం ఎలా ఉన్నా అత్యంత స్పష్టమైన చిత్రాలను పంపే సామర్థ్యం కలిగి ఉంది. ఇందులో ఉన్న 'సింథటిక్ అపర్చర్ రాడార్' దట్టమైన మబ్బులను సైతం చీల్చుకుని, ఎలాంటి లైటింగ్ లేని కటిక చీకటిలోనూ భూమిపై ఉన్న వస్తువులను స్పష్టంగా ఫోటోలు తీయగలదు. శత్రువుల బంకర్లు, వాహనాల కదలికలు, సరిహద్దుల్లో చొరబాట్లను ఎప్పటికప్పుడు అత్యంత కచ్చితత్వంతో దృష్టి శాటిలైట్ పసిగట్టగలదు.ఇది ఏకకాలంలో ఆప్టికల్, రాడార్ డేటాను సేకరించి, అవుట్‌పుట్‌లను ఒకే చిత్రంగా మిళితం చేస్తుంది. దీంతో సాధారణ ఉపగ్రహాల కంటే 3 రెట్లు ఎక్కువ ఉపయోగకర సమాచారం లభిస్తుంది. మిషన్ దృష్టి ద్వారా ప్రకృతి విపత్తుల సమయంలో సహాయం, వ్యవసాయ పర్యవేక్షణ, సరిహద్దు భద్రత, మౌలిక వసతుల ప్రణాళిక లాంటివి మరింత సమర్థవంతంగా నిర్వహించవచ్చు. భారత అంతరిక్ష సంస్థ ఇస్రో ప్రస్తుతం నిర్వహిస్తున్న 29 భూమి పరిశీలన ఉపగ్రహాలకు ఇది అనుబంధంగా పనిచేస్తుంది.'దృష్టి' శాటిలైట్ అందుబాటులోకి రావడం పాకిస్థాన్, చైనాలకు నిజంగా పెద్ద తలనొప్పిగా మారే అవకాశం ఉంది. రక్షణ రంగంలో నిఘా కోసం ఇకపై విదేశీ శాటిలైట్లపై ఆధారపడాల్సిన అవసరం భారత్‌కు ఉండదు. 'ఆపరేషన్ సిందూర్' వంటి సమయాల్లో బాంబు దాడుల నష్టాన్ని అంచనా వేయడానికి విదేశీ శాటిలైట్లపై ఆధారపడాల్సి వచ్చేది. ఇటీవల ఇరాన్ యుద్ధం సమయంలో దాడుల ఫోటోలను ఎవరితోనూ పంచుకోవద్దని విదేశీ సంస్థలను అమెరికా ఆదేశించింది. ఇలాంటి పరిస్థితుల్లో దేశ సార్వభౌమాధికారం కాపాడుకోవాలి అంటే సొంత కళ్లు అంతరిక్షంలో ఉండాలి. ఆ లోటును ఇప్పుడు 'దృష్టి' తీరుస్తోంది.'మిషన్ దృష్టి' ఉపగ్రహం నింగిలోకి ప్రవేశించడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. భారత అంతరిక్ష ప్రస్థానంలో ఇది ఓ మైలురాయిగా అభివర్ణించారు. భారతదేశపు ప్రైవేటు రంగంలో తయారైన అతిపెద్ద ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించడం యువతలో ఉన్న ఆవిష్కరణల పట్ల మక్కువకు, దేశ నిర్మాణ కాంక్షకు నిదర్శనమని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. గెలాక్సీఐ బృందానికి అభినందనలు తెలిపారు. ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ ఎస్. సోమనాథ్ సైతం ఈ ప్రాజెక్టును ప్రశంసించారు. 'దృష్టి' ప్రయోగం విజయవంతం కావడంతో భారత్ రక్షణ కవచం మరింత పటిష్టమైందని చెప్పడంలో అతిశయోక్తి లేదు.ఉపగ్రహం కక్ష్యలోకి చేరిన తర్వాత ప్రస్తుతం కమిషనింగ్ దశపై దృష్టి పెట్టామని గెలాక్సీఐ వ్యవస్థాపకుడు, సీఈఓ సుయాశ్ సింగ్ తెలిపారు. అప్టోసార్ డేటాపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి పెరుగుతోందని పేర్కొన్నారు. గెలాక్సీఐ సంస్థ భవిష్యత్తు ప్రణాళికలు మరింత బ్రహ్మాండంగా ఉన్నాయి. ఇది కేవలం ఒక ప్రయోగం కాదు. రాబోయే రోజుల్లో ఇలాంటివి మరో 9 ఉపగ్రహాలను ప్రయోగించి ఒక 'కాన్‌స్టెలేషన్' ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం దృష్టి శాటిలైట్ 1.5 మీటర్ల అత్యుత్తమ రిజల్యూషన్‌తో చిత్రాలను అందిస్తుంది. రాబోయే ఉపగ్రహాలు 0.5 నుంచి 0.3 మీటర్ల రిజల్యూషన్‌తో రాబోతున్నాయి. ఈ అద్భుతాన్ని సృష్టించిన గెలాక్సీఐ స్టార్టప్ ప్రతిష్టాత్మక ఐఐటీ మద్రాస్ క్యాంపస్‌లో రూపుదిద్దుకోవడం విశేషం. స్వదేశీ పరిజ్ఞానంతో గ్లోబల్ పేటెంట్ కూడా సాధించింది.ఈ విజయవంతమైన ప్రయోగం, భారత అంతరిక్ష ప్రయాణంలో ప్రపంచ భాగస్వామ్యాల పాత్ర పెరుగుతోందని కూడా స్పష్టం చేస్తోంది. స్పేస్ ఎక్స్ లాంటి అతర్జాతీయ సంస్థలతో భాగస్వామ్యం వల్ల ఉపగ్రహాలను వేగంగా కక్ష్యలోకి పంపే అవకాశం ఉంటుంది. అలాగే భారత స్టార్టప్‌లు ఆధునిక టెక్నాలజీ అభివృద్ధిపై దృష్టి పెట్టే అవకాశం లభిస్తోంది. కొత్త స్టార్టప్‌లకు ప్రేరణగా నిలుస్తోంది. గ్లోబల్ స్థాయిలో భారత టెక్నాలజీ ప్రతిష్ఠ పెరుగుతోంది.

## భారత్ గిన్నిస్ రికార్డు

మొదటిపేజీ తరువాయి -

రణ్ విజయ్ సింగ్ (14) కూడా పాల్గొన్నారు. ఈ రికార్డును గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధి రిషి నాథ్ అధికారికంగా ధ్రువీకరించి, లెఫ్టినెంట్ గవర్నర్ డీకే జోషికి సర్టిఫికెట్‌ను అందజేశారు. భారత్‌ను అంతర్జాతీయ స్థాయి స్కూబా డైవింగ్ హబ్‌గా గుర్తించేలా చేయడం, అడ్వెంచర్ టూరిజాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.సముద్ర గర్భంలో ఇంత పెద్ద సైజు జాతీయ జెండాను ఆవిష్కరించి గిన్నిస్ రికార్డును సృష్టించడం ఇదే తొలిసారి. 2026 మే 2న అండమాన్ నికోబార్ దీవుల్లోని ప్రఖ్యాత రాధానగర్ బీచ్‌లో ఈ చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది.సముద్ర జలాల అడుగున ఆవిష్కరించిన భారత జాతీయ జెండా సైజు 2,400 చదరపు మీటర్లు. దీని పొడవు 60 మీటర్లు, వెడల్పు 40 మీటర్లు.ఈ రికార్డును సృష్టించిన జెండాను పాలిస్టర్ మెటీరియల్‌తో తయారు చేయించారు. సముద్ర గర్భంలో జెండాను ఆవిష్కరించేటప్పుడు ఎదురయ్యే నీటి ఒత్తిడి, సముద్రపు అలల తాకిడిని తట్టుకోవడానికి, నీటిలో చిక్కుకోకుండా సాఫీగా విచ్చుకోవడానికి ఈ మెటీరియల్‌ను ఎంచుకున్నారు. పాలిస్టర్ మెటీరియల్‌తో తయారైనందున జెండా బరువు తక్కువే.అంతకుముందు కేవలం చేతితో వడికిన, చేతితో నేసిన ఖాదీ (కాటన్, సిల్క్, ఉన్ని) జెండాల ప్రదర్శనకు మాత్రమే అనుమతి ఉండేది. ఇప్పుడు మెషీన్ ద్వారా తయారైన పాలిస్టర్ జెండాలకు కూడా అనుమతి ఉంది.'ఇప్పుడు భారత్ కొత్త మైలురాళ్లను సాధించడమే కాకుండా, వాటికి సరికొత్త నిర్వచనం ఇస్తోంది. మొట్ట మొదటిసారిగా అండమాన్ నికోబార్ దీవుల్లో సముద్ర జలాల అడుగున అతిపెద్ద భారత జాతీయ జెండాను ఎగురవేయడం అద్భుతం. దీంతో మన దేశం గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించింది. సముద్రపు అలల కింద జాతీయ జెండాను ఆవిష్కరించడం అనేది భారత్ కచ్చితత్వం, ధైర్యం, జాతీయతా భావాలకు ఒక శక్తివంతమైన నిదర్శనం. ఇది ఒక రికార్డు మాత్రమే కాదు. నిరంతరం తన పరిమితులను అధిగమిస్తున్న బలమైన భారతదేశానికి ప్రతిబింబం.'అండమాన్ సముద్రపు లోతుల్లో అతిపెద్ద త్రివర్ణ పతాకం తన వైభవాన్ని ప్రదర్శిస్తూ ప్రపంచ రికార్డును నెలకొల్పింది' అని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ వ్యాఖ్యానించారు. అండమాన్ నికోబార్ దీవుల్లోని సముద్ర గర్భంలో అతిపెద్ద భారత జాతీయ జెండాను ఆవిష్కరించారని ఢిల్లీకి చెందిన బీజేపీ నేత, మంత్రి పర్వేశ్ సాహిబ్ సింగ్ పేర్కొన్నారు. దీంతో మన దేశం గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటును సాధించిందని తెలిపారు. ఇది మన దేశంలోని ప్రతీ పౌరుడికి గర్వకారణమని అన్నారు. ఇది ధైర్యం, క్రమశిక్షణ, అంకితభావానికి ఒక అద్భుతమైన ఉదాహరణ అని చెప్పారు. మన సైనికులు, యువత సామర్థ్యాలను ఈ విజయం ప్రతిబింబిస్తుందని వెల్లడించారు.

## హైదరాబాదులో డ్రంక్ అండ్ డ్రైవ్, 700 మందికి పైగా దొరికారు!

మొదటిపేజీ తరువాయి - మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు చిక్కారు.హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు మే 1, 2 తేదీల్లో నిర్వహించిన తనిఖీల్లో 445 మందిని పట్టుకున్నారు. వీరిలో 371 మంది ద్విచక్ర వాహనదారులు, 26 మంది త్రీవీలర్ వాహనదారులు, 48 మంది కార్లు, ఇతర వాహనాల డ్రైవర్లు ఉన్నారు. పట్టుబడిన వారి బ్లడ్ ఆల్కహాల్ కంటెంట్ (బీఏసీ) స్థాయిల ఆధారంగా కేసులు నమోదు చేసినట్లు జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) తెలిపారు.మరోవైపు, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో 283 మంది పట్టుబడ్డారు. వీరిలో 227 మంది టూ-వీలర్ డ్రైవర్లు, 39 మంది కార్ డ్రైవర్లు, 9 మంది త్రీ-వీలర్, 8 మంది భారీ వాహన డ్రైవర్లు ఉన్నారు. పట్టుబడిన వారందరినీ కోర్టులో హాజరుపరుస్తామని అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. హనుమంతరావు తెలిపారు.ఈ సందర్భంగా పోలీసులు కీలక హెచ్చరికలు జారీ చేశారు. మద్యం సేవించి వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదాలకు కారణమైతే, భారతీయ న్యాయ సంహిత, 2023లోని సెక్షన్ 105 కింద కేసు నమోదు చేస్తామని సైబరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు. ఈ సెక్షన్ ప్రకారం గరిష్టంగా 10 సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో జీరో టాలరెన్స్ విధానాన్ని పాటిస్తామని, ఈ స్పెషల్ డ్రైవ్‌లు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.



## సీఎం, మంత్రులు రోడ్లపై తిరగలేరు

మొదటిపేజీ తరువాయి -వన్-టైమ్ సెటిల్మెంట్, టోకెన్ల పేరుతో మభ్యపెట్టారని, నిరసన తెలిపితే విజిలెన్స్ దాడులతో బెదిరించారని ఆరోపించారు.ప్రభుత్వ అసమర్థ పాలన వల్లే గురుకులాల్లో 142 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, ఇప్పటికీ వేలాది మంది సరైన భోజనం లేక ఆసుపత్రుల పాలవుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఒకవైపు 3.75 లక్షల కోట్ల అప్పులు చేసిన ప్రభుత్వం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలకు మాత్రం ఒక్క రూపాయి విడుదల చేయకపోవడం దుర్మార్గం. రైతుబంధును మూడుసార్లు ఎగ్గొట్టి రైతులను దగా చేశారు. ఇప్పుడు ఫీజుల పథకానికి మంగళం పాడేందుకు దొడ్డిదారులు వెతుకుతున్నారు" అని కేటీఆర్ దుయ్యబట్టారు.ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే తీవ్ర పరిణామాలుంటాయని కేటీఆర్ హెచ్చరించారు. "ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ చీకటి జీవోను వెంటనే రద్దు చేయాలి. లేదంటే 14 లక్షల మంది విద్యార్థులతో కలిసి కాంగ్రెస్ సర్కారుపై సమరశంఖం పూరిస్తాం. ఇప్పటికే రైతుల ఆందోళనలతో రాష్ట్రం అట్టుడుకుతోంది. దీనికి విద్యార్థుల ఆగ్రహం కూడా తోడైతే ముఖ్యమంత్రి, మంత్రులు రోడ్లపై తిరగలేని పరిస్థితి వస్తుంది" అని కేటీఆర్ తన లేఖలో స్పష్టం చేశారు.




## ఆకివీడు రామాలయం పునర్నిర్మాణం

మొదటిపేజీ తరువాయి - నిర్మిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన సోషల్ మీడియా ద్వారా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.గతంలో శ్రీరామనవమి సందర్భంగా ఈ ఆలయ నిర్మాణం విషయంలో రెండు వర్గాల మధ్య వివాదం చెలరేగడం, ఘర్షణలు చోటుచేసుకోవడం తెలిసిందే. ఈ అంశం హైకోర్టు వరకు వెళ్లగా, ప్రభుత్వ అనుమతులతోనే పనులు చేపట్టాలని న్యాయస్థానం సూచించింది. ఈ నేపథ్యంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు భారీగా పోలీసులను మోహరించారు.

## తెలంగాణలో బోటింగ్‌పై కఠిన నిబంధనలు

మొదటిపేజీ తరువాయి - మధ్యప్రదేశ్‌లోని బార్గి రిజర్వాయర్‌లో ఇటీవల జరిగిన ఘోర పడవ ప్రమాదం నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. పర్యాటకుల భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తూ రాష్ట్రంలోని అన్ని బోటింగ్ కేంద్రాల్లో కఠినమైన భద్రతా చర్యలను అమలు చేయాలని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ నిర్ణయించింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.రాష్ట్రంలో పర్యాటకుల రద్దీ పెరుగుతున్నందున, బోటింగ్ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇకపై ఏ చిన్న పొరపాటు జరిగినా సంబంధిత యూనిట్ మేనేజర్లు, ఇన్‌ఛార్జ్‌లే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించింది. వారాంతాలు, సెలవు దినాలు, పర్యాటకుల రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో అధికారులు తప్పనిసరిగా బోటింగ్ యూనిట్ల వద్ద భౌతికంగా హాజరు కావాలని ఆదేశించింది.బోట్లలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం (ఓవర్ లోడింగ్), ప్రయాణికులకు లైఫ్ జాకెట్లు అందించకపోవడం వంటి ఉల్లంఘనలను ఏమాత్రం సహించేది లేదని ప్రభుత్వం తేల్చిచెప్పింది. నిబంధనలు అతిక్రమించిన వారిపై సస్పెన్షన్‌తో సహా కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొన్నప్పుడు బోటింగ్ సర్వీసులను తక్షణమే నిలిపివేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.ప్రతి బోటింగ్ యూనిట్‌లో ప్రథమ చికిత్స కిట్లు, రెస్క్యూ పరికరాలు, అత్యవసర ప్రణాళిక తప్పనిసరిగా ఉండాలని ఆదేశించింది. ప్రయాణికుల భద్రతే తమకు ముఖ్యమని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకే ఈ కొత్త మార్గదర్శకాలను జారీ చేశామని అధికారులు తెలిపారు.

## దేశవ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసిన నీట్ యూజీ పరీక్ష

మొదటిపేజీ తరువాయి - పాటు, ఇతర నిబంధనలను కఠినంగా అమలు చేశారు. అడ్మిట్ కార్డు, ఫొటో, ప్రభుత్వ గుర్తింపు కార్డు ఉన్నవారిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపించారు. విద్యార్థులకు 1:45 గంటలకు ప్రశ్నపత్రాలు, ఓఎంఆర్ షీట్లు అందజేసి, 2 గంటలకు పరీక్ష ప్రారంభించారు. పరీక్ష ముగియడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

## కరీంనగర్‌లో పట్టపగలు కాల్పుల కలకలం

మొదటిపేజీ తరువాయి - కట్టేసి వెళ్లిపోయారు. ఈ కాల్పుల్లో ముగ్గురికి గాయాలు కాగా, వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్న వారిని హైదరాబాద్‌కు తరలించారు. సమాచారం తెలియగానే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బాబోయ్ 46.2 డిగ్రీలు

మొదటిపేజీ తరువాయి - ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణం విచిత్రంగా మారింది. ఒకవైపు భానుడు తన విశ్వరూపం చూపిస్తుంటే, మరోవైపు అక్కడక్కడా వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం నాడు నెల్లూరు జిల్లా గూడూరులో అత్యధికంగా 46.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఎండ తీవ్రతకు ప్రజలు అల్లాడిపోయారు. ఈ సీజన్ లో ఇప్పటివరకు ఇదే రికార్డు. ఇదే సమయంలో ప్రకాశం జిల్లా కొప్పెరపాడులో కూడా 46.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.ఇందుకు పూర్తి భిన్నంగా, రాష్ట్రంలోని మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. ముమ్మిడివరంలో అత్యధికంగా 72.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, కాట్రేనికోనలో 57.7 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. దీంతో ఒకే రాష్ట్రంలో ఎండ తీవ్రత, భారీ వర్షాలు అనే రెండు భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి.

# కామారెడ్డి లో భారీ అగ్నిప్రమాదం

**కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఇంద్ర చౌక్ పాత బస్టాండ్‌లో భారీ అగ్ని ప్రమాదం**

**పాత బస్టాండ్ మూల మలుపు వద్ద ఆదివారం తెల్లవారుజామున భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 3 ( వార్తా సంధ్య ) :** బస్టాండ్ మూలమలుపు వద్ద ఉన్న సుమారు 12 దుకాణాలు మంటల్లో కాలిపోయాయి. ఈ ఘటనలో దుకాణాల్లో ఉన్న వస్తువులు పూర్తిగా దగ్ధమై, సుమారు రూ.50 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనాలు చెబుతున్నాయి. అగ్ని ప్రమాదం ఎలా జరిగిందనే అంశంపై స్పష్టత రాలేదు. షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందా లేదా ఎవరో కావాలనే నిప్పు పెట్టారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సింగరేణిలో పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం సమ్మె కు సిద్ధంగా ఉండండి

**గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**

**ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు కార్మికులకు పిలుపు**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, గోదావరిఖని, ఏప్రిల్ 03 (వార్త సంధ్య) :** సింగరేణి లో కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం గుర్తింపు సంఘం ఏఐటియుసి మే రెండో వారంలో సమ్మె నోటీసు యాజమాన్యంకు ఇవ్వడం జరుగుతుందని, దీని పై కలిసి వచ్చే కార్మిక సంఘాలతో మాట్లాడడం జరుగుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు పేర్కొన్నారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని యాజమాన్యంతో,రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళినప్పటికిని గత ఏడేనిమిది నెలల నుంచి పరిష్కారం చూపకుండా యాజమాన్యం,రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం జరుగుతుందని వారు ఆరోపించారు. గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగిన తర్వాత నలుగురు డైరెక్టర్ లు, ఇద్దరు సి అండ్ ఎండి లు ,జి.ఎం.పర్సనల్ అధికారులు మారారని, దీని వల్ల కార్మిక సమస్యలు పరిష్కారం కావడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ముందుకు రావడం లేదని వారు ఆరోపించారు. ముఖ్యంగా గతంలో జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో ఒప్పుకున్న వాటిని అమలు చేయడం లేదని,అదేవిధంగా మెడికల్ బోర్డును నిర్వహించడం లేదని,దీని కారణంగా చాలా మంది కార్మికులు తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని వారు పేర్కొన్నారు, వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణిలో మారుపేర్లు, విజిలెన్స్ కేసుల కార్మికుల డిపెండెంటులకు ఉద్యోగాలు ఇవ్వకుండా యాజ మాన్యం జాప్యం చేస్తుందని వారు ఆరోపించారు. యాజమాన్యం వీరి సమస్య పరిష్కారం కోసం అడ్వకేట్ జనరల్ కు లీగల్ ఒపీనీయన్ కోసం పంపి సంవత్సరం దాటినా ఇంతవరకు పరిష్కారం చూప కుండా యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం మారుపేర్లు విజిలెన్స్ డిపెం డెంట్ లను వారి కుటుంబాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. వెంటనే మారుపేర్లు విజిలెన్స్ డిపెండెంట్ లకు ఉద్యో గాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా మైనింగ్,క్లరికల్, ట్రేడ్స్ మెన్ లకు చెందిన అనేక సమస్యల పై, సొంత ఇంటి పథకం అమలు చేయాలని, పెర్క్ పై ఇన్ కం టాక్స్ యాజ మాన్యమే చెల్లించాలని డిమాండ్ తో, కొత్త గనులు ప్రారంభిం చాలని, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి ఇవ్వాల్సిన 51 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని,డిస్మిస్ కార్మికులకు ఒక సారి అవకాశం కల్పించాలని తదితర డిమాండ్ లపై మే మొదటి వారంలోగా యాజమాన్యం,రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు సంఘం తో మాట్లాడి పరిష్కారం చేయాలని, లేకుంటే రెండో వారంలో సమ్మె నోటీసు ఇస్తామని, సమ్మె కు కలిసి వచ్చే కార్మిక సంఘాలతో చర్చించిన తర్వాత సమ్మె తేది ప్రకటించి సింగరేణిలో సమ్మె సైరన్ మోగిస్తామని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ , బ్రాంచి కోశాధికారి ఎస్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# కామారెడ్డి పట్టణ అధ్యక్షునిగా ఐరేణి సందీప్ కుమార్ నియామకం

**షబ్బీర్ అలీని కలిసి కృతజ్ఞతలు తెలిపిన సందీప్**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 3 ( వార్తా సంధ్య ) :** హైదరాబాద్: కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన ఐరేణి సందీప్ కుమార్, తెలంగాణ ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ వ్యవహారాల సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ను ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సందీప్ కుమార్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో పాటు ప్రత్యేకంగా షబ్బీర్ అలీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ బాధ్యతను ఒక గౌరవంగా, మరింతగా ఒక బాధ్యతగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలు, నియమాలకు కట్టుబడి పని చేస్తూ, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు. కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, కార్యకర్తలతో కలిసి ప్రజలకు చేరువయ్యే విధంగా సేవలందిస్తానని సందీప్ కుమార్ ధృడంగా తెలిపారు.

# కామారెడ్డి జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్, ఇంద్ర చౌక్ వద్ద తెల్లవారుజామున

**ప్రమాదం జరిగింది 12 షాప్ లు దగ్ధమైంది**

**రోడ్డు పక్కన ఉన్న పండ్ల దుకాణాలు ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురై, కాలిపోవడం చాలా విచారకరం. ఆ వ్యాపారుల కష్టార్జితం ఇలా బూడిదవ్వడం అందరినీ కలిచివేసే విషయం అని తెలియజేసిన మునిసిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్..**

**"కష్టం కాలి బూడిదవ్వడం అత్యంత బాధాకరం" నేడు జరిగిన అగ్నిప్రమాదంలో రోడ్డు పక్కన ఉన్న పూలు,పండ్ల దుకాణాలు పూర్తిగా దగ్ధమవ్వడం మనందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది.**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 3 ( వార్త సంధ్య ) :** రెక్కాడితే గానీ డొక్కాడని ఆ పేద వ్యాపారులు, ఎంతో కష్టపడి పెట్టుబడి పెట్టుకున్న వారి జీవనాధారం ఇలా కళ్లముందే కాలిపోవడం వర్ణనాతీతం.

**ధైర్యం కోల్పోవద్దు:**

నష్టపోయిన వ్యాపార సోదరులు అధైర్య పడకండి. ప్రాణాపాయం జరగకపోవడం ఒక్కటే మనకు ఊరట ఓనిచ్చే విషయం. మళ్లీ సున్నా నుండి మొదలుపెట్టే శక్తి మీకు కలగాలని కోరుకుంటున్నాం.

**సహాయం చేద్దాం:**

స్థానిక ప్రజలు మరియు స్వచ్ఛంద సంస్థలు మానవత్వంతో స్పందించి, ఆ కుటుం బాలను ఆదుకోవాలని కోరుతున్నాము. మన చిన్న సహాయం వారి జీవితాల్లో మళ్లీ వెలుగు నింపగలదు. సంబంధిత అధికారులు మరియు ప్రభుత్వం తరుపున నష్టపరిహారాన్ని అందిస్తామని తెలియజేస్తున్నాము. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా ఉండటానికి దుకాణాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. మంటలు వ్యాపించకుండా ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టడం అవసరం. వ్యాపార సోదరులారా, సమాజం మీకు అండగా ఉంటుంది. మీరు మళ్ళీ కోలుకుని నిలబడతారని ఆశిస్తున్నాము. ఈ సంఘటన స్థలాన్ని కమిషనర్ గిరి ,కౌన్సిలర్స్ షేరు,అన్వార్ ,కల్లెం సత్యం , అంజాద్ ,వాజీద్ ,జావీద్, లడ్డు ,మహేష్,చిట్టీ బాబు ,భాస్కర్ గౌడ్ ,కాళ్ళ గణేష్ ,ప్రసాద్, యునుస్, సిద్దిక్, సాయిలు,బబ్లు ,మజీద్, మోతిలాల్, గంగాధర్ ,నాయకులు పండ్ల రాజు,అమీర్ ,ఇటుకల శ్రీనివాస్ ,అక్షయ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# యువత క్రీడలు, సాంస్కృతిక రంగాలపై దృష్టి సారించాలి: సాబీర్ పాషా

**క్రమశిక్షణ, పట్టుదలే విజయానికి మూలం**

**గెలుపోటములను సమానంగా స్వీకరించాలి**

**వేసవి వేడిలో క్రీడాకారులు అప్రమత్తంగా ఉండాలి**






**భద్రాద్రి జిల్లా బ్యూరో, మే 3 (వార్త సంధ్య):** యువత క్రీడా, సాంస్కృతిక రంగాలపై దృష్టి సారిస్తేనే సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని ప్రగతి మైదాన్‌లో ఆదివారం స్టాలిన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రగతి ప్రీమియర్ లీగ్ సీజన్-2 క్రికెట్ టోర్నమెంట్‌ను, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్‌తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, క్రమశిక్షణ, పట్టుదల ఉంటేనే యువత ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరిస్తూ నిజమైన క్రీడాస్ఫూర్తిని చాటాలని క్రీడాకారులకు సూచించారు. ప్రస్తుతం వేసవి ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో క్రీడాకారులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, డీహైడ్రేషన్ నుంచి దూరంగా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్నేహపూర్వక వాతావరణంలో ఆడుతూ తమ ప్రతిభను నిరూపించుకోవాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా యువతలో ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ కార్పొరేటర్ దాసరి శ్రీనివాస్, నిర్వాహక కమిటీ సభ్యులు స్టాలిన్, జేమ్స్, అజయ్, చక్రధర్

# సింగరేణిలో సమ్మె సైరన్...

**కార్మికులకు ఏఐటియుసి పిలుపు**

**పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి**

**మే రెండో వారంలో సమ్మె నోటీసు**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, మే 03 (వార్త సంధ్య) :** సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం సమ్మెకు సిద్ధంగా ఉండాలని గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు పిలుపు నిచ్చారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ మేరకు వెల్ల డించారు. కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా గత 7--8 నెలలుగా పరిష్కారం చూ పకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆరోపించారు. గుర్తింపు సంఘం ఎన్నికల అనంతరం పలువురు డైరెక్టర్లు, సిఎండీలు, జీఎం పర్సనల్ అధికారులు మారడం వల్ల సమస్యల పరిష్కారం ఆలస్య మవుతోందని పేర్కొన్నారు. గత స్ట్రక్చర్ సమావేశాల్లో ఒప్పుకున్న పలు అంశాలను అమలు చేయాలి అని కోరారు. మెడికల్ బోర్డు తక్షణమే నిర్వహించాలి మారుపేర్లు, విజిలెన్స్ కేసుల డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇవ్వాలి, మైనింగ్, క్లరికల్, ట్రేడ్స్‌మెన్ సమస్యలను పరిష్క రించాలి అని సొంత ఇంటి పథకం అమలు చేయాలి అని పెర్క్‌పై ఇన్‌కమ్ టాక్స్‌ను యాజమాన్యమే భరించాలి అని కొత్త గనులు ప్రారంభించి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన ?51 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి అని డిస్మిస్ అయిన కార్మికులకు ఒకసారి అవకాశం కల్పించాలి కోరారు. మే మొదటి వారంలోగా ప్రభుత్వం, యాజమాన్యం స్పందించి సమస్యలు పరిష్కరించాలని, లేదంటే రెండో వారంలో సమ్మె నోటీసు ఇస్తామని స్పష్టం చేశారు. ఇతర కార్మిక సంఘాలతో చర్చల అనంతరం సమ్మె తేదీని ప్రకటించి సింగ రేణిలో సమ్మె సైరన్ మోగిస్తామని హెచ్చరించారు.

# సిఆర్ఆర్ (ఎస్సి కాంపొనెంట్ ) క్రింద సీసీ రోడ్లు మరియు డ్రైన్ల అభివృద్ధి పనులకు 15 కోట్ల నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



**మంథని, ఏప్రిల్ 03 (వార్త సంధ్య) :** మంథని నియోజకవర్గం లోని పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సిఆర్ఆర్ (ఎస్సి కాంపొనెంట్ ) క్రింద మంజూరైన 15 కోట్ల రూపాయల నిధులకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మంథని మండలం 3 కోట్ల 30 లక్షలు, ముత్తారం మండలం 1 కోటి 55 లక్షలు, రామగిరి మండలం 1 కోటి 35 లక్షలు, కమాన్పూర్ మండలం 60 లక్షలు, పాలకుర్తి మండలం 20 లక్షలు, కాటారం మండలం 2 కోట్ల 50 లక్షలు, మహ ముత్తారం మండలం 1 కోటి 75 లక్షలు, మహాదేవపూర్ మండలం 1 కోటి 45 లక్షలు, మలహర్ రావు మండలం 1 కోటి 60 లక్షలు, పలిమేల మండలం 70 లక్షలు, సిఆర్ఆర్ (ఎస్సి కాంపొండ్మెంట్) క్రింద క్రింద 15 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కి 10 మండల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు, గ్రామపంచాయతీ సర్పంచ్ లు మరియు పాలకవర్గం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# భద్రాచలం డిఎస్పీగా అరుణ్ కుమార్



**భద్రాద్రి జిల్లా బ్యూరో, మే 03 (వార్త సంధ్య) :** భద్రాచలం నూతన డిఎస్పీగా అరుణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన అధికార బదిలీల్లో భాగంగా ఆయనను ఈ పదవికి నియమించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం పోలీస్ అధికారులతో సమావేశమై, విభాగం పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ, భద్రాచలం డివిజన్‌లో చట్టం-సవ్యస్థలను కట్టుదిట్టంగా అమలు చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు భద్రత కల్పించడంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని అన్నారు. అలాగే, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ప్రజలకు సత్వర సేవలు అందించే దిశగా కృషి చేస్తామని పేర్కొన్నారు.

# శాస్త్రీయ విద్య, ఉపాధి గ్యారంటీ కోసం యువత ఐక్యంగా పోరాడాలి : ఎస్.కె. ఫహీమ్

**విద్య, ఉద్యోగాల కోసం నిరంతర పోరాటం ఏఐవైఎఫ్‌దే**

**ఉచిత విద్య, వైద్యంలో పాలకుల వైఫల్యం**

**హక్కుల సాధనలో యువత కీలక పాత్ర**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, మే 3 (వార్త సంధ్య) :** శాస్త్రీయ విద్య, ఉపాధి గ్యారంటీ కోసం యువత నిరంతరం పోరాడాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి ఎస్.కె. ఫహీమ్ పిలుపునిచ్చారు. ఆదివారం కొత్తగూడెంలోని సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో ఏఐవైఎఫ్ 67వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫహీమ్ సమాఖ్య జెండాను ఆవిష్కరించి యువతకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ, యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల సాధన కోసం రాజీలేకుండా పోరాడుతున్న సంస్థ ఏఐవైఎఫ్ మాత్రమేనని పేర్కొన్నారు. పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించార...

# సన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యూరాలజీ హాస్పిటల్ ఘనంగా ప్రారంభోత్సవం

**ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి**



**ఎల్బీనగర్, మే 3 (వార్త సంధ్య):** కొత్తపేట డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో నూతనంగా ప్రారంభమైన సన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యూరాలజీ వైద్య సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రపంచ స్థాయి యూరాలజీ, నెఫ్రాలజీ వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ సంస్థను ప్రారంభించడం అభినందనీయమని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. ప్రత్యేకంగా యూరాలజీ, కిడ్నీ సంబంధిత చికిత్సలు ఒకే వేదికపై ఆధునిక సదుపాయాలతో అందించబడటం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. వైద్యరంగంలో ఇటువంటి ప్రత్యేక సంస్థలు పెరగడం సమాజ ఆరోగ్యాభివృద్ధికి దోహదపడుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు సూర్య ప్రకాష్ ని, వైద్య బృందాన్ని సుధీర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, భారాస నాయకులు మహేష్ రెడ్డి, ఇతర నాయకులు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యూరాలజీ వైద్య సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రతినిధి, మే03 (వార్త సంధ్య):** కొత్తపేట డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో నూతనంగా ప్రారంభమైన సన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యూరాలజీ వైద్య సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు . దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ స్థాయి యూరాలజీ మరియు నెఫ్రాలజీ వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ సంస్థను ప్రారంభించడం అభినందనీయమని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందు బాటు లోకి రావడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు ప్రత్యేకంగా యూరాలజీ కిడ్నీ సంబంధిత చికిత్సలు ఒకే వేదికపై ఆధునిక సదుపాయాలతో అందించబడటం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగ కరమని అన్నారు. వైద్యరంగంలో ఇటువంటి ప్రత్యేక సంస్థలు పెరగడం సమాజ ఆరోగ్యాభివృద్ధికి దోహద పడు తుందని వెల్లడించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు సూర్య ప్రకాష్ వైద్య బృందాన్ని సుధీర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్కే పురం డివిజన్ మాజీ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి మరియు స్థానిక ప్రముఖులు, భారస నాయకులు మహేష్ రెడ్డి ఇతర నాయకులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి



**భద్రాద్రి జిల్లా బ్యూరో, మే 03 (వార్త సంధ్య) :** మే 04 వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

vaartha sandhya
వార్త సంధ్య
తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు
RNI TGTEL/25/A5065



## గుర్రంగూడలో ఘనంగా ప్రుడెన్షియా లా కాలేజీ ప్రారంభం

**ముఖ్య అతిథులుగా విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

**న్యాయ విద్యలో కొత్త ఒరవడి దిశగా అడుగులు వేస్తున్న మేనేజ్మెంట్**




**ఎల్బీనగర్, మే 3 (వార్త సంధ్య):** మహేశ్వరం నియోజకవర్గంలో విద్యా రంగానికి మరో మకుటం చేరింది. గుర్రంగూడలో అత్యాధునిక వసతులతో ఏర్పాటు చేసిన 'ప్రుడెన్షియా లా కాలేజీ' ఆదివారం నాడు ఘనంగా ప్రారంభమైంది.రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కళాశాలను ప్రారంభించారు.న్యాయ శాస్త్రంపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో, గుర్రంగూడ వేదికగా ప్రుడెన్షియా లా కాలేజీ తన ప్రస్థానాన్ని ప్రారంభించింది. ఈ కళాశాల ఫౌండర్ అండ్ చైర్మన్ మూల స్నేహ గౌడ్, కో-ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ భరత్ కృష్ణ ఆధ్వర్యంలో ఈ ప్రారంభోత్సవ వేడుక అత్యంత వైభవంగా జరిగింది.?కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. సమాజంలో న్యాయవాద వృత్తికి ఎంతో గౌరవం ఉందని, పేద ప్రజలకు న్యాయం చేకూరేలా విద్యార్థులు రాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. యువత ఇష్టపడే రంగాల్లో రాణించేందుకు ఇలాంటి విద్యాసంస్థలు ఎంతో దోహదపడతాయని, మేనేజ్మెంట్ తీసుకున్న ఈ చొరవను అభినందించారు.?మూల స్నేహ గౌడ్ మాట్లాడుతూ, చట్టం పట్ల అవగాహన కల్పించడంతో పాటు, విలువలతో కూడిన న్యాయ విద్యను అందించడమే మా ప్రుడెన్షియా లా కాలేజీ ప్రధాన ఉద్దేశ్యం. విద్యార్థుల కోసం అన్ని రకాల మౌలిక వసతులను ఇక్కడ కల్పించాము అన్నారు.భరత్ కృష్ణ మాట్లాడుతూ, అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీతో ప్రాక్టికల్ లెర్నింగ్‌కు ప్రాధాన్యత ఇస్తూ, భవిష్యత్తులో ఉత్తమ న్యాయవాదులను తీర్చిదిద్దేందుకు మేము కృషి చేస్తాం అన్నారు.?ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ దయానంద్ గౌడ్,స్థానిక ప్రజా ప్రతినిధులు,విద్యావేత్తలు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అడవి సోమన్ పల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మంథని, ఏప్రిల్ 03(వార్త సంధ్య) :** మంథని మండలం అడవి సోమన్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసిఎస్ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ రైతులు, హామలీలతో కలిసి ఆదివారం సాయంత్రం ప్రారంభించారు. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తమ ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని కోరారు. రైతులకు అందుబాటులో ఏర్పాటు చేసి ఈ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వడ్డెర సంఘాన్ని జాతీయస్థాయిలో యువతను బలోపేతం చేయడం జరుగుతుందని ఆల్ ఇండియా వడ్డెర సంఘం యువజన జాతీయ అధ్యక్షులు డాక్టర్ వేముల లోకేష్ చెప్పారు




**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) మే 3 :** ఏసి గాడ్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో యువత అభివృద్ధి చెందాలని లక్ష్యంతో కృషి చేయడం జరుగుతుందని చెప్పారు జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు యువత పెడదారుల పట్టకుండా స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు త్వరలోనే జాతీయ స్థాయిలో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు

## రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు హర్షిక ఎంపిక

**36వ డివిజన్ యువ క్రీడాకారిణి ప్రతిభకు గుర్తింపు**

**జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్ష**

**అభినందనలు తెలిపిన కార్పొరేటర్ జయలక్ష్మి**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, మే 03 (వార్త సంధ్య) :** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ 36వ డివిజన్‌కు చెందిన కుమారి గుండెబోయిన హర్షిక రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. హైదరాబాద్‌లో జరగనున్న ఈ పోటీలకు ఆమె ఎంపిక కావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా 36వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి పైడిపల్లి జయలక్ష్మి మనోహర్ రావు హర్షికను అభినందిస్తూ, చిన్న వయస్సులోనే రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఆమెకు శిక్షణ అందించిన కోచ్ కొనే సూరిబాబును ప్రత్యేకంగా అభినందించారు. హర్షికను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు గుండెబోయిన గోవర్ధన్ రావు, సంధ్యారాణి వారి పాత్రను కూడా ప్రశంసించారు. కృషి, పట్టుదలతో మరింత ఉన్నత స్థాయిల్లో రాణిస్తూ రాష్ట్రానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరుస్తూ భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలు, విద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ యువత ప్రతిభను ప్రోత్సహిస్తున్నదని, హర్షిక వంటి క్రీడాకారిణులకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పైడిపల్లి మహేష్, బండి రఘు, పూస రవి కుమార్, బొల్లేపల్లి కృష్ణమూర్తి, గుండెబోయిన నీహా శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



**హయత్ నగర్ వార్త సంధ్య ప్రతినిధి,మే 03:** వనస్థలిపురం పనామా చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జైత్రా హోటల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీజేపీ ఎల్.బి నగర్ అసెంబ్లీ & మేడ్చల్ రూరల్ జిల్లా ఇంచార్జి సామ రంగారెడ్డి , హయత్ నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి , బి.ఎన్. రెడ్డి తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మరియు ఇతర నాయకులు... ఈ సందర్భంగా నూతన హోటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. స్థానిక ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

# ఇందిరమ్మ ఇళ్లలో అనుమానాస్పద మంజూరులు..?

**అర్హతలపై ప్రశ్నలు, కోటీశ్వరులకే ఇళ్లు**

**అర్హులైన పేదలకు న్యాయం ఎక్కడ ?**

**వెల్లువెత్తుతున్నా ఆరోపణలు ...**

**స్థానిక ప్రభావంతో మంజూరులా ....!**

**2వ విడత ప్రారంభం ఎప్పుడూ ...?**

**అవైనా నిజమైన పేదలకు దక్కేనా...!**



**భద్రాద్రి జిల్లా బ్యూరో, మే 03 (వార్త సంధ్య) :** పేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకం, నేలమీద మాత్రం వేరే కథ చెబుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిజంగా ఇల్లు కోసం ఎదురు చూస్తున్న నిరుపేదలు జాబితాల్లో కనిపించకపోగా, అర్హతలపై ప్రశ్నలు ఉన్న కొందరు లబ్ధిదారుల పేర్లు వినిపించడం ఆందోళన కలిగిస్తోంది. స్థానికంగా వినిపిస్తున్న చర్చలు మరింత గందరగోళాన్ని రేకెత్తిస్తున్నాయి. ప్రభావం, పరిచయాలు, రాజకీయ సిఫార్సులు ఉంటేనే ఇళ్లు సులభమవుతున్నాయా ? అనే సందేహం బలపడుతోంది. "ఎవరికి అవసరం ఉందో" కంటే "ఎవరి వెనుక ఎవరు ఉన్నారు" అన్నదే నిర్ణయాత్మకంగా మారుతోందా అనే ప్రశ్న తప్పించలేనిది. ఇది కేవలం ఒక పథకం అమలు లోపం కాదు- ప్రజల నమ్మకంపై పడుతున్న మచ్చ. పేదల కోసం ఉద్దేశించిన వనరులు, నిజంగా పేదలకే చేరకపోతే ఆ పథకానికి అర్థమేంటి? అర్హతల పరిశీలన కఠినంగా లేకపోతే, నిజమైన లబ్ధిదారులు మరింత వెనుకబడిపోతారు. ఇప్పుడు అవసరం స్పష్టత, పారదర్శకత. లబ్ధిదారుల ఎంపికలో పూర్తి వివరాలను బహిర్గతం చేయాలి. గ్రామ స్థాయిలో సామాజిక ఆడిట్‌లు నిర్వహించాలి. అనుమా నాస్పద మంజూరుల పై తక్షణ విచారణ జరిపి, తప్పులు నిరూ పితమైతే కఠిన చర్యలు తీసుకోవాలి. ఇదిలా ఉండగా ఏప్రిల్ చివరి వారం లో ఇస్తా అన్న రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పరిస్థితి మే నెల వచ్చిన కూడా చిరునామా లేకుండా పోయింది. ఒకవేళ వచ్చిన అయిన నిజమైన పేదలకు లబ్ధి చేకూరుతుందా లేదా అనేది వేచి చూడాలి. ఇందిరమ్మ ఇళ్లు అంటే కేవలం గోడలు, పైకప్పు కాదు అది పేద కుటుం బానికి గౌరవం, భద్రత. ఆ గౌరవం కాపాడటం ప్రభుత్వ బాధ్యత. పథకం లక్ష్యం పక్కదోవ పడకుండా చూసుకోవడం ఇప్పుడు అత్యవసరం.

## ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్యే దానం,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం, ప్రధాన కార్యదర్శి పెద్ది, కోశాధికారి కంచి, ప్రముఖులు రౌతు,హజారీ,గాలి,తూడి,మంగళారపు తదితర ప్రముఖులతో కలిసి కోకాపేటలో భవన నిర్మాణానికి భూమి పూజ

**హైదరాబాద్ సిటీ ప్రతినిధి ( వార్త సంధ్య) మే 3 :** మున్నూరుకాపు ఆత్మగౌరవ భవన (మున్నూరు కాపు టవర్స్) నిర్మాణానికి ఆదివారం ఉదయం భూమి పూజ ఘనంగా జరిగింది.బీసీ కులాల ఆత్మగౌరవ భవన నిర్మాణాలకు గాను హైదరాబాద్ శివార్లలోని కోకాపేటలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు స్థలాలు కేటాయించిన విషయం తెలిసిందే.మున్నూరుకాపు భవన నిర్మాణానికి కేటాయించిన 5 ఎకరాలలో జరిగిన భూమి పూజ కార్యక్రమానికి సంఘం గౌర వాధ్యక్షులు, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రి, ఎమ్మెల్యే దానం





నాగేందర్ తదితర ప్రముఖులు హాజరై కొబ్బరికాయలు కొట్టారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మున్నూరుకాపు టవర్స్ నిర్మాణం కోసం పలువురు ప్రముఖులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భారీ విరాళాలు ప్రకటించారు.ఎంపీ రవిచంద్ర,మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్,సంఘం ప్రముఖులు గాలి అనిల్ కమార్,తూడి ప్రవీణ్ లు కోటి రూపాయల చొప్పున ప్రకటించారు.ప్రముఖ బిల్డర్ పోతురెడ్డి రమేష్ బాబు,ఆయన కుమారుడు సందీప్ లు 10 లక్షల రూపాయలు నగదు అందజేయగా ఆయన్ను ఎంపీ రవిచంద్ర శాలువాతో సత్కరించారు.అలాగే,రూ.5 లక్షల చొప్పున ప్రకటించిన సంఘం ప్రముఖులు సల్లా కృష్ణ,ఆకుల సత్యనారాయణ, మిరియాల రాఘవరావులను ఎంపీ వద్దిరాజు శాలువాలు కప్పి సన్మానించారు.ఈ శుభ కార్యంలో చురుకైన పాత్ర పోషించిన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తమ రావు, ప్రముఖులు రమేష్ హజారీ,రౌతు కనకయ్య, సత్తు మల్లేష్,మంగళారపు లక్ష్మణ్,విష్ణువర్ధన్,పెద్ది పెంటయ్య, కంచి సత్యనారాయణ, గోపాల్ గణేష్,బండి పద్మక్క, పీఎల్ఎన్ పటేల్,లవంగాల అనిల్,ఊసా రఘు,భేతి శ్రీధర్ తదితర ప్రముఖులను ఎంపీ రవిచంద్ర శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా "జై మున్నూరుకాపు జైజై మున్నూరుకాపు","వర్ధిల్లాలి వర్ధిల్లాలి మున్నూరుకాపు,కాపుల ఐక్యత వర్ధిల్లాలి","జిందాబాద్ జిందాబాద్ పటేల్స్ జిందాబాద్"అనే నినాదాలు మిన్నంటాయి.

## పిడుగుపాటుకు కూలీ మృతి...

**కురవి మండలం సుధానపల్లిలో విషాదం**

**వరి కొనుగోలు కేంద్రంలో పనిచేస్తుండగా ఘటన**

**గ్రామంలో విషాద వాతావరణం...**

**కుటుంబానికి ప్రభుత్వ సాయం కోరిన ప్రజలు**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో, మే 03 (వార్త సంధ్య) :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం సుధానపల్లి గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఉరుములు, మెరుపులతో కూడిన అకాల వర్షం సమయంలో పిడుగు పడటంతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో పనిచేస్తున్న నీలం వెంకన్న (40) అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. వెంకన్న మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఒక్కసారిగా జరిగిన ఈ దుర్ఘటన గ్రామాన్ని శోకసంద్రంలో ముంచేసింది. సమాచారం అందుకున్న అధికారులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. మృతుడి కుటుంబం ఆర్థికంగా వెనుకబడినదని తెలిసిన నేపథ్యంలో ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## సన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యూరాలజీ వైద్య సంస్థ ని ప్రారంభించిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**హయత్ నగర్ వార్త సంధ్య ప్రతినిధి, మే 03:** కొత్తపేట డివిజన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో నూతనంగా ప్రారంభమైన సన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యూరాలజీ వైద్య సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచ స్థాయి యూరాలజీ మరియు నెఫ్రాలజీ వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ సంస్థను ప్రారంభించడం అభినందనీయమని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. ప్రత్యేకంగా యూరాలజీ, కిడ్నీ సంబంధిత చికిత్సలు ఒకే వేదికపై ఆధునిక సదుపాయాలతో అందించబడటం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. వైద్యరంగంలో ఇటువంటి ప్రత్యేక సంస్థలు పెరగడం సమాజ ఆరోగ్యాభివృద్ధికి దోహదపడుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు సూర్య ప్రకాష్ వైద్య బృందాన్ని సుధీర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, భారస నాయకులు మహేష్ రెడ్డి మరియు ఇతర నాయకులు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఆర్ఆర్ (ఎస్సీ కాంపొనేనెట్) క్రింద ఎక్లాస్ పూర్ గ్రామానికి 25 లక్షల నిధులు మంజూరు



**మంథని, ఏప్రిల్ 03(వార్త సంధ్య) :** మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామ అభివృద్ధిలో భాగంగా సీఆర్ఆర్ (ఎస్సీ కాంపొనేనెట్ ) కింద ఎక్లాస్ పూర్ గ్రామానికి 25 లక్షల నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు కి ఎక్లాస్ పూర్ గ్రామ సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజల తరుపున హృదయపూర్వక ధన్య వాదాలు తెలిపారు.

## బెజవాడ కనకదుర్గమ్మ అమ్మవారికి రికార్డు స్థాయిలో ఆదాయం

**బెజవాడ దుర్గమ్మకు 17 రోజుల్లో రూ. 2.83 కోట్ల ఆదాయం**

**నగదుతో పాటు 329 గ్రాముల బంగారం, 3.8 కిలోల వెండి కానుకలు**

**వేసవి సెలవుల రద్దీ వల్లే ఆదాయం పెరిగిందన్న అధికారులు**

విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మ ఆలయానికి భక్తులు సమర్పించిన కానుకల ద్వారా భారీ ఆదాయం సమకూరింది. గత 17 రోజులకు (ఏప్రిల్ 15 నుంచి మే 2 వరకు) సంబంధించిన హుండీ ఆదాయాన్ని శనివారం లెక్కించగా, రూ. 2,83,17,242 వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.ఈ మొత్తం ఆదాయంలో నోట్ల రూపంలో రూ. 2,70,22,242, నాణేల రూపంలో రూ. 12,95,000 ఉన్నట్లు తెలిపారు. సగటున రోజుకు సుమారు రూ. 16.65 లక్షల ఆదాయం లభించినట్లు అంచనా. నగదుతో పాటు 329 గ్రాముల బంగారం, 3.8 కిలోల వెండిని కూడా భక్తులు కానుకలుగా సమర్పించారు.అలాగే, విదేశీ భక్తులు సమర్పించిన 707 అమెరికా డాలర్లు, సౌదీ రియాల్స్, యూఏఈ దిర్హామ్‌లతో పాటు పలు దేశాల కరెన్సీ నోట్లు కూడా హుండీలో లభ్యమయ్యాయి.ఆలయ ప్రాంగణంలోని మహా మండపంలో, సీసీ కెమెరాల నిఘా మధ్య కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ ఈ లెక్కింపు ప్రక్రియను పూర్తి చేశారు. వేసవి సెలవుల కారణంగా భక్తుల రద్దీ గణనీయంగా పెరగడంతోనే ఆదాయం పెరిగిందని అధికారులు భావిస్తున్నారు.

# తెలంగాణ రాష్ట్రానికి 'హీట్ వేవ్' అలర్ట్!


**ముప్పు ముంగిట 1.60 కోట్ల మంది ప్రజలు**

**రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు**

**ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలు తాకడంతో రాష్ట్రంలో 301 మండలాలకు హీట్‌వేవ్ ముప్పు**

**తాజా నివేదకలో ప్రభుత్వం వెల్లడి**

**వడదెబ్బతో పెరుగుతున్న మరణాలు**



తెలంగాణ రాష్ట్రానికి వడగాలులు ప్రకృతి విపత్తులా పరిణమించాయి. ఏటా పెరుగుతున్న వాతావరణ కాలుష్యం, తరిగిపోతున్న పచ్చదనం, మితిమీరిన ప్లాస్టిక్ వాడకం తదితరాలు ఇందుకు ముఖ్య కారణం. గతం కంటే భిన్నంగా ఈ ఏడాది సమ్మర్‌లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలను తాకడంతో రాష్ట్రంలోని 301 మండలాల్లో 1.60 కోట్ల మంది వడగాలుల ముప్పు ముంగిట నిల్చున్నారు. 6 మండలాలు తీవ్ర ముప్పు, 106 మండలాలు అధిక 189 మండలాలు మధ్యస్త ముప్పు జాబితాలో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 2014-25 సంవత్సరాల మధ్య 612 మండలాల్లో నమోదైన ఉష్ణోగ్రతలు, వడగాలుల సంఖ్య ఆధారంగా ఈ పరిణామాన్ని తెలంగాణ అభివృద్ధి ప్రణాళికా సంస్థ(తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ), వాతావరణ శాఖలు సంయుక్తంగా అంచనా వేశాయి.సాధారణ స్థితితో పోలిస్తే వరుసగా 3 రోజులపాటు 4 డిగ్రీల కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవడం లేదంటే 45 డిగ్రీల ఉష్ణోగ్రత దాటిన చోట హీట్‌వేవ్ ఉన్నట్లు గుర్తిస్తారు. ఈ ప్రమాణాల ప్రకారం 2014 నుంచి గత సంవత్సరం వరకు నల్గొండ జిల్లాలో అత్యధికంగా వడగాలులు నమోదయ్యాయి. ఇక్కడి మండలాలు అత్యధిక ముప్పు ముంగిట ఉన్నట్లుగా అధికారులు గుర్తించారు. మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, సూర్యాపేట, కరీంనగర్ జిల్లాల్లోని పలు మండలాలు కూడా ఇదే జాబితాలో ఉన్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది.ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో ఆరుబయట పనిచేసే కార్మికులు, అన్నదాతలు, రైతు కూలీలు, ఇతర వృత్తుల వారు ఎక్కువ సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారు. వడగాలుల బారినపడి 2014 నుంచి ఇప్పటివరకు ఏటా కనీసం 100 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది ఆస్పత్రుల పాలవుతున్నారు. ఈ ఏడాది ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో మరణాలు సంభవిస్తున్నాయి.అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బతో శనివారం ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. జగిత్యాల జిల్లాలోని ఎండపల్లి మండలం మారేడుపల్లికి చెందిన జాగేటి రాధ(52), ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అమ్మపాలెనికి చెందిన తేజావత్ చాప్లి(75) అస్వస్థతకు గురై మృతిచెందారు.వాతావరణంలో ఉష్ణోగ్రత 37 డిగ్రీలు దాటినట్లయితే శరీరం బయటి వేడిని స్వీకరించడం ప్రారంభిస్తుంది. అప్పుడు శరీరాన్ని చల్లగా ఉంచేందుకు అంతర్గత అవయవాలు అధికశాతం చెమటను విడుదల చేస్తాయి. ఆ సమయంలో తగినంత నీరు, ద్రావణాలు తీసుకోనట్లయితే డీహైడ్రేషన్‌కు గురవుతారు. రాష్ట్రంలో ఏప్రిల్, మే నెలలతోపాటు జూన్ 15వ తేదీ వరకు ఉష్ణోగ్రతలు 42-45 డిగ్రీల మధ్య నమోదవుతుంటాయి. అంటే అన్ని జిల్లాల్లో ప్రజలు డీహైడ్రేషన్ బారిన పడేందుకు అవకాశం ఉంటుంది. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం హీట్‌వేవ్ యాక్షన్ ప్లాన్-2026ను విడుదల చేసింది. అన్ని ఆస్పత్రుల్లో ఓఆర్ఎస్(ఓరల్ రిహైడ్రేషన్) ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతోంది. చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ, కూలింగ్ షెడ్లను ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రంలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. దీంతో ప్రజలు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. మరికొంతమంది వడదెబ్బకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో వడదెబ్బ బారిన పడకుండా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఇప్పుడు తెలుసుకుందాం.వీలైనంతవరకు ఎండ అధికంగా ఉన్నప్పుడు బయటకు వెళ్లకపోవడమే ఉత్తమం.వేసవిలో శరీరంలో నీరు చెమట రూపంలో వేగంగా ఆవిరవుతుంది కనుక, తగిన మంచినీరు తీసుకోవడం మంచిది.ఒక వేళ తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే గొడుకు, వాటర్ బాటిల్ తీసుకువెళ్లడం మంచిది.వడదెబ్బకు గురైనట్లయితే వెంటనే నీడకు వెళ్లాలి.

# ఇందిరమ్మ ఇళ్ల యాప్‌లో కొత్త మాడ్యూళ్లు

**ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా సర్కారు నిర్ణయం**

**భవిష్యత్తులో సాంకేతిక సమస్యలకు ముగింపు**

**లబ్ధిదారుల గుర్తింపు మరింత సులభం**

**క్షేత్రస్థాయి ఫిర్యాదులు కలెక్టర్లకు అప్పగించిన ప్రభుత్వం**

**న్యూ మాడ్యూళ్ల ద్వారా త్వరలో జరగనున్న మార్పులు, చేర్పులు**




ఇందిరమ్మ ఇళ్ల యాప్‌లో తాజాగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త మాడ్యూళ్లను తీసుకొచ్చింది. లబ్ధిదారులకు ఫ్యూచర్‌లో టెక్నికల్‌గా సమస్యలు తలెత్తకుండా ఉండడానికి ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో అర్హుల గుర్తింపు కూడా మరింత సులభం కానుంది. వీటితో పాటు క్షేత్రస్థాయి ఫిర్యాదుల పరిష్కారం కూడా కలెక్టర్లకే అప్పగించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఎల్-1 లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లను అందిస్తోంది. దీనిలో సొంతంగా స్థలం ఉండి, ఇళ్లులేని దరఖాస్తుదారులను ఎల్-1 జాబితాలో చేర్చారు. ఇందులో మొత్తం 23.30 లక్షల మంది ఉన్నారు. ఇళ్లతో పాటు సొంతస్థలం లేని దరఖాస్తుదారులను ఎల్-2లో చేర్చారు. దానిలో దాదాపు 21.49 లక్షల మంది ఉన్నట్లు గుర్తించారు. అనర్హుల దరఖాస్తుదారులను ఎల్-3లో చేర్చారు. ఇందులో 32.98 లక్షల మంది ఉన్నారు. న్యూ మాడ్యూళ్ల ద్వారా ఈ జాబితా లబ్ధిదారుల ఎంపిక, మార్పులు చేర్పులు, అనుమతులు అతి త్వరలో జరగనున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వద్దకు గెజిటెడ్ స్థాయి అధికారి వెళ్లి విచారణ జరిపి అర్హుడా? కాదా? అని మాన్యువల్‌గా నివేదిక ఇచ్చేవారు. ఇకపై ఈ విధానానికి ముగింపు పలికారు. ఇందిరమ్మ ఇళ్ల యాప్‌లో అర్హులైన లబ్ధిదారులు, మొత్తం విచారణ జరిపిన లబ్ధిదారులు అనే కొత్త మాడ్యూళ్లను తీసుకొచ్చారు. గెజిటెడ్ స్థాయి అధికారి ఈ యాప్ ద్వారానే పరిశీలించి ఎల్-1 జాబితాకు అర్హత ఉందా? లేదా? అనేది నమోదు చేస్తారు. ఈ వివరాలన్నీ ఎంపీడీవో/పురపాలిక కమిషనర్ల లాగిన్‌కు వెళ్లిపోతాయి. వీటి ఆధారంగా అర్హుల జాబితాను కలెక్టర్లకు పంపిస్తారు. దీని ద్వారా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను నేరుగా ఎంపిక చేయడానికి సాంకేతిక సమస్యలు భవిష్యత్తులో ఉత్పన్నం కావు. చాలా చోట్ల తాము ఇందిరమ్మ ఇంటికి ఎల్-1 జాబితాకు అర్హులమని, కానీ ఎల్-3 జాబితాలో పొందుపరిచారని ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎల్-3 నుంచి ఎల్-1 అనే కొత్త మాడ్యూల్‌ను తీసుకొచ్చారు. ఇలా ఫిర్యాదుల రూపంలో వచ్చిన వాటిని పరిశీలించి ఇందిరమ్మ యాప్‌లో నమోదు చేయడం ద్వారా ఈ లబ్ధిదారులను సులభంగా గుర్తించడానికి వీలుగా ఉంటుంది. క్షేత్రస్థాయిలో ఆధార్‌లో మార్పులు, ఈ-కేవైసీలో సమస్యలు, బిల్లుల చెల్లింపులో ఆలస్యం, ఎల్-1, 2, 3 జాబితాలో ఒక్కోచోటు నుంచి మరో చోటుకు మార్చడం వంటి అధికారులను కలెక్టర్లను అందించారు. అయితే ఈ సవరణలకు గతంలో ఎండీ నుంచి అనుమతులు వచ్చేవరకు రోజుల తరబడి లబ్ధిదారులు బిల్లుల కోసం ఎదురు చూడాల్సి వచ్చేది. ఇప్పుడు కలెక్టర్లకు ఈ అధికారం ఇవ్వడం ద్వారా ఈ సమస్యకు వెంటనే పరిష్కారం రానుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయడంపై దృష్టి పెట్టింది. నిర్మాణం ప్రారంభించి మూడు విడతల్లో బిల్లులు పొందిన లబ్ధిదారులు మిగతా పనులు పూర్తి చేసేలా నిబంధనలను సడలించింది. ఈ నేపథ్యంలో తుది విడత బిల్లులు చెల్లించేందుకు సిద్ధమైంది. దీని ద్వారా నిర్మాణాలు త్వరగా పూర్తి కావడంతో పాటు లబ్ధిదారులు సొంతింట్లో అడుగు పెట్టే అవకాశం ఉంది. ఇళ్ల నిర్మాణం చేపట్టిన నాటి నుంచి పూర్తయ్యే వరకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. ఇంటి ఫొటోలు తీసి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తుండటంతో బిల్లులు మంజూరవుతున్నాయి. ఇక్కడ లబ్ధిదారుల్లో చాలా వరకు పేదలే ఉండటంతో స్లాబ్ వేసుకుని అందులో తాత్కాలికంగా నివాసం ఏర్పాటు చేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వం లక్ష్యం పూర్తి స్థాయిలో కావడం లేదు. ఈ మేరకు చెల్లింపుల్లో మార్పులు తీసుకొచ్చింది. ఇల్లు పూర్తి కాకపోయినా స్లాబ్‌తో పాటు తలుపులు, బయటి గోడలకు ప్లాస్టరింగ్, రంగులు వేస్తే తుది విడత రూ.లక్ష బిల్లు ఇవ్వగలిగేలా చర్యలు చేపట్టడంతో లబ్ధిదారులకు ఊరట కలగనుంది.

# తెలంగాణ రాష్ట్రానికి 'హీట్ వేవ్' అలర్ట్!


**ముప్పు ముంగిట 1.60 కోట్ల మంది ప్రజలు**

**రాష్ట్రంలో రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు**

**ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలు తాకడంతో రాష్ట్రంలో 301 మండలాలకు హీట్‌వేవ్ ముప్పు**

**తాజా నివేదకలో ప్రభుత్వం వెల్లడి**

**వడదెబ్బతో పెరుగుతున్న మరణాలు**



తెలంగాణ రాష్ట్రానికి వడగాలులు ప్రకృతి విపత్తులా పరిణమించాయి. ఏటా పెరుగుతున్న వాతావరణ కాలుష్యం, తరిగిపోతున్న పచ్చదనం, మితిమీరిన ప్లాస్టిక్ వాడకం తదితరాలు ఇందుకు ముఖ్య కారణం. గతం కంటే భిన్నంగా ఈ ఏడాది సమ్మర్‌లో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలను తాకడంతో రాష్ట్రంలోని 301 మండలాల్లో 1.60 కోట్ల మంది వడగాలుల ముప్పు ముంగిట నిల్చున్నారు. 6 మండలాలు తీవ్ర ముప్పు, 106 మండలాలు అధిక 189 మండలాలు మధ్యస్త ముప్పు జాబితాలో ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 2014-25 సంవత్సరాల మధ్య 612 మండలాల్లో నమోదైన ఉష్ణోగ్రతలు, వడగాలుల సంఖ్య ఆధారంగా ఈ పరిణామాన్ని తెలంగాణ అభివృద్ధి ప్రణాళికా సంస్థ(తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ), వాతావరణ శాఖలు సంయుక్తంగా అంచనా వేశాయి. సాధారణ స్థితితో పోలిస్తే వరుసగా 3 రోజులపాటు 4 డిగ్రీల కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవడం లేదంటే 45 డిగ్రీల ఉష్ణోగ్రత దాటిన చోట హీట్‌వేవ్ ఉన్నట్లు గుర్తిస్తారు. ఈ ప్రమాణాల ప్రకారం 2014 నుంచి గత సంవత్సరం వరకు నల్గొండ జిల్లాలో అత్యధికంగా వడగాలులు నమోదయ్యాయి. ఇక్కడి మండలాలు అత్యధిక ముప్పు ముంగిట ఉన్నట్లుగా అధికారులు గుర్తించారు. మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, సూర్యాపేట, కరీంనగర్ జిల్లాల్లోని పలు మండలాలు కూడా ఇదే జాబితాలో ఉన్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో ఆరుబయట పనిచేసే కార్మికులు, అన్నదాతలు, రైతు కూలీలు, ఇతర వృత్తుల వారు ఎక్కువ సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారు. వడగాలుల బారినపడి 2014 నుంచి ఇప్పటివరకు ఏటా కనీసం 100 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది ఆస్పత్రుల పాలవుతున్నారు. ఈ ఏడాది ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో మరణాలు సంభవిస్తున్నాయి. అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బతో శనివారం ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. జగిత్యాల జిల్లాలోని ఎండపల్లి మండలం మారేడుపల్లికి చెందిన జాగేటి రాధ(52), ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అమ్మపాలెనికి చెందిన తేజావత్ చాప్లి(75) అస్వస్థతకు గురై మృతిచెందారు. వాతావరణంలో ఉష్ణోగ్రత 37 డిగ్రీలు దాటినట్లయితే శరీరం బయటి వేడిని స్వీకరించడం ప్రారంభిస్తుంది. అప్పుడు శరీరాన్ని చల్లగా ఉంచేందుకు అంతర్గత అవయవాలు అధికశాతం చెమటను విడుదల చేస్తాయి. ఆ సమయంలో తగినంత నీరు, ద్రావణాలు తీసుకోనట్లయితే డీహైడ్రేషన్‌కు గురవుతారు. రాష్ట్రంలో ఏప్రిల్, మే నెలలతోపాటు జూన్ 15వ తేదీ వరకు ఉష్ణోగ్రతలు 42-45 డిగ్రీల మధ్య నమోదవుతుంటాయి. అంటే అన్ని జిల్లాల్లో ప్రజలు డీహైడ్రేషన్ బారిన పడేందుకు అవకాశం ఉంటుంది. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం హీట్‌వేవ్ యాక్షన్ ప్లాన్-2026ను విడుదల చేసింది. అన్ని ఆస్పత్రుల్లో ఓఆర్ఎస్(ఓరల్ రిహైడ్రేషన్) ప్యాకెట్లను అందుబాటులో ఉంచుతోంది. చలివేంద్రాలు, మజ్జిగ పంపిణీ, కూలింగ్ షెడ్లను ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రంలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. దీంతో ప్రజలు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. మరికొంతమంది వడదెబ్బకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో వడదెబ్బ బారిన పడకుండా ఉండాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఇప్పుడు తెలుసుకుందాం. వీలైనంతవరకు ఎండ అధికంగా ఉన్నప్పుడు బయటకు వెళ్లకపోవడమే ఉత్తమం. వేసవిలో శరీరంలో నీరు చెమట రూపంలో వేగంగా ఆవిరవుతుంది కనుక, తగిన మంచినీరు తీసుకోవడం మంచిది. ఒక వేళ తప్పినిసరిగా బయటకు వెళ్లాల్సి వస్తే గొడుకు, వాటర్ బాటిల్ తీసుకువెళ్లడం మంచిది. వడదెబ్బకు గురైనట్లయితే వెంటనే నీడకు వెళ్లాలి.

# కేరళ ఎన్నికల ఫలితాల తర్వాతనే మంత్రివర్గ విస్తరణ!

**కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి ఈసారైనా అవకాశం ఇస్తారా?**

**మంత్రివర్గ ప్రక్షాళన, విస్తరణకు మరింత సమయం పట్టే అవకాశం**

**ఇప్పటికీ ఖాళీగానే డిప్యూటీ స్పీకర్ పదవి**

**మహేశ్‌కుమార్‌గౌడ్‌ను పీసీసీ అధ్యక్షుడిగా కొనసాగించే అవకాశాలే ఎక్కువ**



మంత్రివర్గ ప్రక్షాళన, విస్తరణకు మరింత సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు, ప్రత్యేకించి కేరళలో యూడీఎఫ్‌కు మెజార్టీ వస్తే ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రి ఎవరన్నది తెలిసిన తర్వాతే కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణలో మంత్రివర్గ విస్తరణపై దృష్టి చూపే అవకాశం ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి మాటకే ఆమోద ముద్ర వేసే అవకాశం ఉన్నప్పటికి కొందరు మంత్రుల వ్యవహారశైలిపై అధిష్ఠానం అసంతృప్తితో ఉన్నందున వారిని మార్చాలని సూచించివచ్చని తెలుస్తోంది. మంత్రివర్గంలోకి మరో ఇద్దరిని తీసుకోవడానికి అవకాశం ఉంది. ఒక స్థానాన్ని ఎస్టీలకు కేటాయించే సౌకర్యం కూడా ఉంది. బాలూనాయక్, రామచంద్రునాయక్ తదితరులు ఈ వర్గం నుంచి మంత్రి పదవిని ఆశిస్తున్నారు. రామచంద్రునాయక్‌ను డిప్యూటీ స్పీకర్ పోస్టుకు గత సంవత్సరంలోనే ఖరారు చేశారు. కానీ అది శాసనసభలో ఎంపిక జరగలేదు. గత అసెంబ్లీ సమావేశాల సమయంలో డిప్యూటీ స్పీకర్ కార్యాలయాన్ని కూడా అసెంబ్లీ సిద్ధం చేశారు. కానీ అది మధ్యలోనే ఆగిపోయింది. మరో స్థానం కోసం ఎవరిని ఎంపిక చేస్తారనేది ప్రశ్నార్థకంగా ఉంది. ఉమ్మడి నిజామాబాద్ నుంచి మంత్రివర్గంలో ఎవరూ లేరు. మాజీ మంత్రి సీనియర్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి సంక్షేమ-అభివృద్ధి పథకాల అమలుకు సలహాదారుగా క్యాబినెట్ మంత్రి హోదాలో ఉన్నారు. మంత్రివర్గ సమావేశాలకు ప్రత్యేక ఆహ్వానితునిగా ఉన్నారు. ఆయనను మంత్రివర్గంలోకి తీసుకోవడానికి చాలా కాలంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ పలు కారణాల వల్ల గతంలో అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. మళ్లీ ఆయన పేరు ముందుకు రావొచ్చు. ఇదే జిల్లాకు చెందిన పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు మంత్రివర్గంలో భాగం కల్పిస్తారనే ప్రచారం ఉన్నా కూడా 'మా ఇద్దరి (సీఎం రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్) ఆధ్వర్యంలో మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది. గతంలో వైఎస్-డీఎస్‌లాగా మా జోడి పని చేస్తుంది అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పలు సభల్లో పేర్కొన్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తే మహేశ్‌కుమార్‌గౌడ్‌ను పీసీసీ అధ్యక్షుడిగా కొనసాగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మంత్రివర్గ విస్తరణలో తనకు తప్పక అవకాశం లభిస్తుందని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అంటున్నారు. ఇప్పుడు ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రిగా ఉన్నారు. ఇద్దరికీ మంత్రివర్గంలో చోటు కల్పించడానికి రాహుల్ వ్యతిరేకత వ్యక్తం చేశారని గతంలోనే ప్రచారం జరిగింది. అయితే కోమటిరెడ్డి సోదరుల విషయంలో అధిష్ఠానమే తుది నిర్ణయం తీసుకొనే అవకాశమున్నట్లు అర్థమవుతుంది. మంత్రివర్గంలో అవకాశం కోసం ఎదురు చూస్తున్న మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమసాగర్‌రావు కూడా సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టలేదు. క్యాబినెట్ హోదాలో ఈయనను ఛైర్మన్‌గా నియమిస్తూ ఇంతకముందే ఉత్తర్వులిచ్చారు. మల్‌రెడ్డి రంగారెడ్డి, మదన్ మోహన్‌రావు, రామ్మోహన్‌రెడ్డి మంత్రివర్గంలో చోటుకోసం గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పుడు మంత్రివర్గంలో ఉన్న వారిలో కొందరి పనితీరుపై అధిష్ఠానం అసంతృప్తితో ఉందని, ఒకరిద్దరిని మార్చే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఒకవేశ మార్చితే అదే సామాజిక వర్గం నుంచి మరొకరికి అవకాశం కల్పించవచ్చు. ఈ విషయంలో కొన్ని కీలక శాఖల్లో మార్పు జరగవచ్చని కూడా ప్రచారం ఉంది. హోం శాఖను ఓ సీనియర్ మంత్రికి అప్పగించవచ్చని, ఇతరుల శాఖల్లో కొన్ని మార్పులుంటాయన్నది దాని ముఖ్య ఉద్దేశం. ఒకరి శాఖను మార్చితే చాలా మార్పులు చేయాల్సి వస్తుందని, దీంతో మరింత గందరగోళానికి దారి తీసే అవకాశం ఉన్నందున, ఈ ప్రయత్నం జరగపోవచ్చనే అభిప్రాయాలూ ఉన్నాయి. కేరళలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సీఎం పదవి కోసం ముగ్గురు నలుగురు పోటీపడవచ్చు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా ఉంటూ కాంగ్రెస్ జాతీయ రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్న కేసీ వేణుగోపాల్ పేరు కూడా ఇక్కడ వినిపిస్తోంది. తెలంగాణలో కాంగ్రెస్‌పై పట్టు ఉండటంతో పాటు మంత్రుల పనితీరుపై ఆయనకు సరైనా అవగాహన ఉందని, ఆయన కేరళ సీఎంగా వెళ్తే ఆ ప్రభావం రాష్ట్రంలోని మంత్రివర్గ ప్రక్షాళనపై ప్రభావం ఉంటుందని కాంగ్రెస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇది జరగపోయినా అధిష్ఠానం మంత్రివర్గం అంశంపై దృష్టి సారించే సమయం పట్టే అవకాశం ఉంది.

# విజయవాడ ఆయుర్వేద కాలేజీలో లైంగిక వేధింపుల ఘటన.. నలుగురిపై వేటు

**ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు ఉద్యోగులపై సస్పెన్షన్**

**ప్రిన్సిపాల్, మరో ప్రొఫెసర్‌ను ప్రభుత్వానికి సరెండర్**

**స్వతంత్ర కమిటీతో విచారణకు కలెక్టర్‌కు లేఖ**




విజయవాడలోని డాక్టర్ నోరి రామశాస్త్రి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాలలో విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఈ వ్యవహారంలో బాధ్యులైన నలుగురిపై వైద్యారోగ్య శాఖ కఠిన చర్యలు తీసుకుంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరిని సస్పెండ్ చేయగా, మరో ఇద్దరిని ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వివరాల్లోకి వెళితే, లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న మెడికల్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. మౌళి నాయక్, ల్యాబ్ టెక్నీషియన్ కె.వి. సుబ్రహ్మణ్యంలను సస్పెండ్ చేశారు. అదేవిధంగా, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారనే కారణంతో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. నిర్మలా జ్యోతిబాయి, పీఎస్పీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ కె. విజయ కుమారిని ప్రభుత్వానికి సరెండర్ చేశారు. ఈ వివరాలను ఆయుష్ ఇన్‌చార్జ్ కమిషనర్ రోణంకి గోపాలకృష్ణ వెల్లడించారు. ఈ ఘటనపై ఇప్పటికే కళాశాలలో అంతర్గత విచారణ కొనసాగుతోందని గోపాలకృష్ణ తెలిపారు. దాంతో పాటు, పూర్తిస్థాయిలో పారదర్శకంగా విచారణ జరిపించేందుకు ఒక స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశాకు లేఖ రాసినట్లు ఆయన పేర్కొన్నారు. విద్యార్థినుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు ఏపీ మహిళా కమిషన్ నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

# 'కల్తీ నెయ్యి సరఫరాకు వైఎస్సార్సీపీ కీలక నేతలే ప్రధాన కారకులు'

**తేల్చి చెప్పిన ఏకసభ్య కమిటీ**

**టీడీకి కల్తీ నెయ్యి సరఫరాకు వైఎస్సార్సీపీ నేతలు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి కారణమన్న కమిటీ**

**కొనుగోలు కమిటీ సభ్యుల హోదాలో టెండరు నిబంధనల సడలింపునకు పచ్చజెండా**



టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరాకు వైఎస్సార్సీపీ నేతలు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలు కారకులేనని ఏకసభ్య కమిషన్ తేల్చి చెప్పింది. కొనుగోలు కమిటి సభ్యుల హోదాలో టెండరు నిబంధనల సడలింపునకు పచ్చజెండా ఊపారని వెల్లడించింది. వాటి ఫలితంగానే టీటీడీలోకి కల్తీ నెయ్యి సరఫరా సంస్థలు చొరబడ్డాయని ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో కమిషన్ వివరించింది. వైఎస్సార్సీపీ హయాంలో టీటీడీకి కల్తీనెయ్యి సరఫరా జరగడానికి ఆపార్టీ కీలక నేతలు చెవిరెడ్డి భాస్కరరెడ్డి, భూమన కరుణాకరరెడ్డి కూడా కారకులేనని ఏకసభ్య కమిషన్ తేల్చింది. వీరిద్దరూ ప్రత్యేక ఆహ్వానితుల హోదాలో కొనుగోలు కమిటీ సభ్యులుగా కొనసాగారని, అంతకు ముందువరకూ పటిష్ఠంగా ఉన్న నెయ్యి సరఫరా టెండర్ల నిబంధనల సడలింపునకు వీరే తొలుత సిఫార్సు చేశారని గుర్తించింది. టీటీడీకి నెయ్యి సరఫరా చేయాలనుకునే డెయిరీలను రెండేళ్ల పాటు ఎంప్యానల్ చేయాలని టెండరు నిబంధనల సవరణ కోసం ఏర్పాటైన కమిటీ సూచించినా దాన్ని బేఖాతరు చేశారని పేర్కొంది. తగిన కారణం లేకుండానే ఆ సూచనను తిరస్కరించారని కమిటీ స్పష్టం చేసింది. ఏకసభ్య కమిషన్ వారిపై చర్యలకు మా కొనుగోలు కమిటీకి కన్వీనరైన టీటీడీ ప్రొక్యూర్‌మెంట్ విభాగం జనరల్ మేనేజర్, టెండరు నిబంధనల సవరణ కోసం ఏర్పాటైన కమిటీ కన్వీనర్, సభ్యులు హాజరు కాకున్నా చెవిరెడ్డి భాస్కరరెడ్డి, భూమన కరుణాకరరెడ్డి, ఆర్థిక సలహాదారు ఒ.బాలాజీ, మరో సభ్యుడు ఎం.రాములు సమావేశమై టెండర్ల నిబంధనల సడలింపు సిఫార్సులకు ఏకపక్షంగా ఆమోదం తెలిపేశారని ఏకసభ్య కమిషన్ నివేదికలో పేర్కొంది. ఫలితంగా చెవిరెడ్డి, భూమన నిర్ణయం వల్లే టీటీడీలోకి కల్తీనెయ్యి సరఫరా సంస్థలు చొరబడడానికి, ఏళ్లపాటు కల్తీనెయ్యి సరఫరా చేయడానికి అవకాశం ఏర్పడిందని స్పష్టమవుతోంది. కల్తీనెయ్యి సరఫరాకు చెవిరెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి నిర్ణయాలు ఎలా కారణమయ్యాయో నివేదికలో వెల్లడించిన ఏకసభ్య కమిషన్ వారిపై చర్యలకు మాత్రం సిఫార్సు చేయలేదు. అసాధారణం అనిపించేంత తక్కువ ధరలకు నెయ్యి సరఫరా చేస్తామంటూ కొన్ని డెయిరీలు బిడ్‌లు దాఖలు చేయగా అది సాధ్యమేనా? అనే కనీస అనుమానాలైనా వ్యక్తం చేయకుండా ఆ బిడ్‌లను కొనుగోలు కమిటీ గుడ్డిగా ఆమోదించేసింది. నాణ్యతను కాపాడటంలో విఫలమైంది. దానివల్లే ఆయా సంస్థలు టీటీడీకి కల్తీనెయ్యి సరఫరా చేయగలిగాయి. నెయ్యి కొనుగోళ్ల టెండర్లలో రివర్స్ ఆక్షన్‌లో ఎల్1గా నిర్ణయించిన ధరను సదరు డెయిరీ ఆ తర్వాత ఒక లేఖ ద్వారా తగ్గించినప్పుడు కూడా కొనుగోలు కమిటీ కాంట్రాక్ట్ ఖరారు చేయాలని సిఫార్సు చేసేది. ఇలా సంప్రదింపులతో చేయడం టెండర్ నిబంధనలకు విరుద్ధమైనా కమిటీ పట్టించుకోలేదు. కాంట్రాక్ట్ ఖరారు టెండర్ నిబంధనల్ని పక్కాగా అమలు చేయడంలోనూ విఫలమైంది. పైగా కల్తీనెయ్యి సరఫరాకు అనువైన పరిస్థితులన్నింటినీ కొనుగోలు కమిటీయే సృష్టించింది. టీటీడీకి నాణ్యమైన సరకులు సరఫరా జరిగేలా చూడటంలో కీలకమైన కొనుగోలు కమిటీ దానికి తూట్లు పొడిచేలా వ్యవహరించింది. టీటీడీకి కల్తీనెయ్యి సరఫరా, వినియోగం కాంట్రాక్ట్ ఖరారు మాత్రమే కాదని, కొనుగోలు నిబంధనల రూపకల్పన, మదింపుదశలో పరిపాలనాపరమైన వైఫల్యం ఉందని ఏకసభ్య కమిషన్ నివేదికలో స్పష్టం చేసింది.

# బెజవాడ కనకదుర్గమ్మ అమ్మవారికి రికార్డు స్థాయిలో ఆదాయం

**బెజవాడ దుర్గమ్మకు 17 రోజుల్లో రూ. 2.83 కోట్ల ఆదాయం**

**నగదుతో పాటు 329 గ్రాముల బంగారం, 3.8 కిలోల వెండి కానుకలు**

**వేసవి సెలవుల రద్దీ వల్లే ఆదాయం పెరిగిందన్న అధికారులు**



విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మ ఆలయానికి భక్తులు సమర్పించిన కానుకల ద్వారా భారీ ఆదాయం సమకూరింది. గత 17 రోజులకు (ఏప్రిల్ 15 నుంచి మే 2 వరకు) సంబంధించిన హుండీ ఆదాయాన్ని శనివారం లెక్కించగా, రూ. 2,83,17,242 వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఈ మొత్తం ఆదాయంలో నోట్ల రూపంలో రూ. 2,70,22,242, నాణేల రూపంలో రూ. 12,95,000 ఉన్నట్లు తెలిపారు. సగటున రోజుకు సుమారు రూ. 16.65 లక్షల ఆదాయం లభించినట్లు అంచనా. నగదుతో పాటు 329 గ్రాముల బంగారం, 3.8 కిలోల వెండిని కూడా భక్తులు కానుకలుగా సమర్పించారు. అలాగే, విదేశీ భక్తులు సమర్పించిన 707 అమెరికా డాలర్లు, సౌదీ రియాల్స్, యూఏఈ దిర్హామ్‌లతో పాటు పలు దేశాల కరెన్సీ నోట్లు కూడా హుండీలో లభ్యమయ్యాయి. ఆలయ ప్రాంగణంలోని మహా మండపంలో, సీసీ కెమెరాల నిఘా మధ్య కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ ఈ లెక్కింపు ప్రక్రియను పూర్తి చేశారు. వేసవి సెలవుల కారణంగా భక్తుల రద్దీ గణనీయంగా పెరగడంతోనే ఆదాయం పెరిగిందని అధికారులు భావిస్తున్నారు.

# పోలీసులకే సవాల్.. నిఘా పెట్టగానే సర్వర్లు మార్చేస్తున్న బెట్టింగ్ యాప్‌లు!

**పోలీసుల నిఘా నుంచి తప్పించుకుంటున్న బెట్టింగ్ యాప్‌లు**

**నిఘా ఉందని తెలియగానే డొమైన్, సర్వర్ల మార్పు**

**సాలెగూడులా పదుల సంఖ్యలో ఖాతాలకు నగదు బదిలీ**

**వీఎల్ బుక్ యాప్ కేసు విచారణలో వెలుగులోకి కీలక విషయాలు**

**ఒక్కో ఖాతాలో రూ.10 లక్షలకు పైగా లావాదేవీల గుర్తింపు**



ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ముఠాలు పోలీసులకే సవాల్ విసురుతున్నాయి. తమపై నిఘా పడిందని అనుమానం రాగానే.. డొమైన్ పేరు, సర్వర్‌ను మార్చేస్తూ సాంకేతికంగా తప్పించుకుంటున్నాయి. విజయవాడ పోలీసులు దర్యాప్తు చేస్తున్న వీఎల్ బుక్ యాప్ కేసులో ఈ హైటెక్ ఎత్తుగడలు వెలుగులోకి వచ్చాయి. ఒక వెబ్‌సైట్‌ను పోలీసులు బ్లాక్ చేసినా, తమ కార్యకలాపాలకు, ఆర్థిక లావాదేవీలకు ఎలాంటి నష్టం జరగకుండా నిర్వాహకులు ఈ పద్ధతిని అనుసరిస్తున్నారు. పాత యాప్ మూతపడగానే, కొత్త పేరుతో మరో యాప్ పుట్టుకొస్తోంది. విచారణలో భాగంగా పోలీసులు బెట్టింగ్ ముఠాల నగదు బదిలీ విధానాన్ని గుర్తించారు. పందెం కాసేవారు ఏజెంట్లు చెప్పిన ఖాతాలో డబ్బు జమ చేయగానే, ఆ మొత్తం వెంటనే మరో ఖాతాకు బదిలీ అవుతోంది. ఇలా సాలెగూడులా ఒకదాని నుంచి మరొకదానికి నిధులు మళ్లుతున్నాయి. ఇప్పటివరకు పోలీసులు సుమారు 30 బ్యాంకు ఖాతాలను గుర్తించి, వాటిలో 10 ఖాతాల కార్యకలాపాలను స్తంభింపజేశారు. ఒక్కో ఖాతాలో కనీసం రూ.10 లక్షలకు పైగా లావాదేవీలు జరిగినట్లు తేలింది. బెట్టింగ్ రాయుళ్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్వాహకులు 24 గంటలూ పనిచేసే కస్టమర్ కేర్ సెంటర్లను కూడా నడుపుతున్నారు. డబ్బు సులువుగా జమ చేసేందుకు క్యూఆర్ కోడ్‌ను అందిస్తున్నారు. డబ్బు బదిలీ చేసి, ఆ ఫొటోను వాట్సప్‌లో పంపితే చాలు.. 30 సెకన్లలోనే ఆ మొత్తాన్ని బెట్టింగ్ వ్యాలెట్‌కు బదిలీ చేసి మెసేజ్ పంపుతున్నారు. గెలిచిన డబ్బును విత్‌డ్రా చేసుకునేందుకు మాత్రం కస్టమర్లు తమ బ్యాంకు ఖాతా వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది.

# భానుమూర్తి మన ప్రాణ దీప్తి!



సూర్యుడు అనంత చైతన్య స్వరూపుడు. అఖండ శక్తి సమన్వితుడు. కాలాన్ని నడిపించేదీ, కాల గమనాన్ని శాసించేదీ ఆయనే. గూటిలోని గువ్వపిట్టను మేల్కొలిపేదీ, నిద్రపుచ్చేదీ ఆయనే. మనలో జఠరాగ్నిని రగిల్చేదీ, కడుపు నింపేదీ కూడా ఆ ప్రత్యక్ష దైవమే. చెట్టూ పుట్టా జనమూ జలమూ అన్నిటికీ భాస్కరుడే బలం. అంతెందుకు, అవతార పురుషుడైన రామచంద్రుడికే అలసిన వేళ ఆలంబన అయ్యింది అద్భుతమని చెప్పుకోదగ్గ ఆదిత్య హృదయం. భానుడు సాక్షాత్తూ వేద స్వరూపుడు అంటుంది మంత్రం. ఆయన అనుగ్రహం అక్షయం. అందుకే ఆయన కదిలితే పండుగ. ఆయన మరలితే పర్వం. పన్నెండు రాశుల్లోనూ సంచరించే సూర్యుడు ఇప్పుడు మకర రాశిలో ప్రవేశిస్తున్నాడు. ఆ సందర్భాన్నే మకర సంక్రాంతిగా ఊరూవాడా జరుపుకొంటుంది. ఆయన ప్రసాదమైన ధాన్యపురాశుల్ని ముంగిట నింపుకొని ఆనందపు హేలలో మునిగితేలుతుంది. కాలగతి ఉత్తరాయణ పుణ్యకాలంలోకి అడుగిడుతున్న వేళ.. ఆ అక్షయ మూర్తికి అక్షర నీరాజనమిది. సప్తాశ్వ రథ ఆరూఢుడై భానుడు కదలి వస్తుంటే తెలిమంచు తెరలు తీస్తుంది. ఇలాతలం ఆప్యాయంగా ఆహ్వానం పలుకుతుంది. భోగిమంట ధూపమేస్తుంది. కళ్లాపి చప్పుళ్లు జేగంటలు మోగిస్తాయి. సప్తవర్ణాల ముగ్గులు బంగారు కిరణాలతో జతకూడి, సంరంభ సమాయత్తం చేస్తాయి. గొబ్బిళ్లు, చిక్కుళ్లు, రేగిపళ్లు సవినయంగా స్వాగతాంజలి ఘటిస్తాయి. సంక్రాంతి పండుగ అచ్చంగా సూర్యుడి పండుగే. సకల శుభంకరుడూ, సర్వ మంగళుడూ అయిన సూర్యుడు మరిన్ని మంగళాలను కలిగించే కాలానికి ప్రారంభం ఇది. అందుకే ప్రకృతినీ, మనిషినీ మమేకం చేస్తూ వేడుక చేసుకుంటాం ఇప్పుడు. నిరంతర చైతన్యశీలి అయిన సూర్యభగవానుడు మకర రాశిలో ప్రవేశించి, తన రథ గమనాన్ని ఈ రోజు ఉత్తర దిశగా మళ్లిస్తాడు. ఉత్తర దిశకు కుబేరుడు అధిపతి. దిక్కుల్లో ఉత్తమైనదిగా దీనికి పేరుంది. అందుకే ఈ సమయం ఉత్తరాయణ పుణ్యకాలమైంది. ఈనాటి నుంచే దేవతలకు పగలు ప్రారంభమవుతుంది. ఇప్పటినుంచి దక్షిణాయనం ప్రారంభమయ్యే వరకూ వారికి ఉదయ సమయం. అందుకే ఈ నెలల్లో పండుగలు ఎక్కువ. ఆధ్యాత్మిక ఉపాసకులకు పరమోత్తమ కాలం. దేవతల అనుగ్రహం మెండుగా లభించే ఈ సమయాన భానుడు ప్రచండుడుగా వెలుగులు విరజిమ్ముతుంటాడు. అనంతవిశ్వం నుంచి ఆధ్యాత్మిక తరంగాలను ఆయన కిరణాల ద్వారా జనులందరిపైనా కురిపించి తరింపజేస్తాడు.

## ఆయన రాకపోతే అంతమే

సూర్యుడు కాల స్వరూపుడు. సమయమూ భానుడూ వేరు వేరు కాదు. ఆదిత్యుడు ఆలస్యంగా ఉదయించే కాలాల్లో గడియారాలను ఓ గంట వెనక్కి మళ్లించడాన్నీ, ఆయన తొందరగా వచ్చే సమయాన వాటిని మళ్లీ అదే గంట ముందుకు జరపడాన్నీ పాశ్చాత్య దేశాల్లో మనం గమనిస్తున్నాం. అంటే సూర్యుడి రథ చక్రానికి సమాంతరంగా గడియారం ముళ్లు నడుస్తాయి. నడవాలి కూడా! ఎందుకంటే, మనలో జీవశక్తిని మేల్కొలిపే ఆయన కిరణ శక్తి లేకపోతే శరీరం ఎలా పనిచేస్తుంది? అలాగని ఒక్క రోజూ, ఒక్క నిమిషమైనా ఆయన ఆలస్యం చేసిన దాఖలాలూ కనిపించవు. ఆ విషయం సూర్యోదయ సూర్యాస్తమయ సమయాలను పరిశీలిస్తే తేటతెల్లం అవుతుంది. ఏడాదిలో ఒక రోజు ఒక చోట ఎన్నింటికి ఉదయించి, ఎన్నింటికి అస్తమిస్తాడో మళ్లీ అదే రోజు ఠంచనుగా అదే సమయానికి తూరుపు వేదిక మీద వెలుగుల పువ్వుగా వికసిస్తాడు. అంటే 2025 జనవరి 1వ తేదీన హైదరాబాద్‌లో సూర్యోదయం 6:46 గంటలకు అయితే, 2035, 2050 అయినా సరే జనవరి ఒకటో తేదీ సూర్యోదయం 6:46 గంటలకే ఉంటుంది. అలాగే అస్తమయమూ. ఆ రోజు 5:53 సూర్యాస్తమయం అయితే మళ్లీ జనవరి 1 ఎప్పుడు వచ్చినా అదే సమయానికి పడమటి రేవున పయనమైపోతాడు. అంత నిక్కచ్చిగా ఉండబట్టే కాలాలు సక్రమంగా సాగుతున్నాయి. పంటలు పండి మనుషుల ఆకలి తీరుతున్నది. అదే సూర్యుడు ఒక్క 3 రోజులు కనిపించకపోతే వాయు మండలంలోని జలం ఘనీభవించి మంచు తుపాను చెలరేగుతుంది. భూమి అంతా అమాంతంగా చల్లబడిపోయి సమస్త ప్రాణికోటి అంతరించిపోతుంది. నిరంతరం ప్రభవించే వెచ్చటి కిరణాలతో మనల్ని చల్లగా కాపాడుతున్నాడు కనుకనే ఆయన ప్రత్యక్ష నారాయణుడు. భారతీయులు, భారతదేశం లాంటి పదాల్లోనే ఇక్కడి ప్రజలకు సూర్యుడు అంటే ఎంతో ప్రీతి అన్న విషయం దాగి ఉంది. భా అంటే ప్రకాశం, వెలుగు అనే అర్థాలున్నాయి. రతము అంటే ప్రేమ, ప్రీతి, మక్కువ. అలాగే భరతుడు అంటే అగ్నిహోత్రుడు. అంటే సూర్యుడే. భారతీయులు అంటే వెలుగు పైన మక్కువ కలిగిన వారు అని అర్థం. వెలుగు మరోపేరు అఖిల విద్యలకున్ అంటుంది శాస్త్రం. విద్యల మీదా, ఇంకా లోతుకు వెళితే జ్ఞానం మీదా మక్కువ కలిగిన వారు భారతీయులు. అందుకే భారతదేశం జ్ఞానభూమి అయింది. ఆ వెలుగుకు ప్రత్యక్ష స్వరూపుడు సూర్యుడు. అందుకే మన దగ్గర సూర్యుడికి దివాకర్, ప్రభాకర్, భాను, రవి, భాస్కర్, సూర్య, ఆదిత్య, తేజస్వి, సవిత, మిత్ర, అర్క, మార్తాండలాంటి పేర్లు లెక్కకు మిక్కిలి ఉంటాయి. ప్రపంచ వాఙ్మయంలో సూర్యుడికి ఇన్ని పేర్లు మరెక్కడా కనిపించవు. అదీ భారతీయులకు భానుడి మీద ఉన్న ప్రీతి. మన దేశంలో ఇప్పటికీ సూర్యుడిని చూడనిదే భోజనం ముట్టని వాళ్లు ఉన్నారు. మన దగ్గర వేదకాలంలోనే భూమికి సూర్యుడి నుంచి ఉన్న దూరాన్ని సుస్పష్టంగా లెక్కవేశారు. భూమి నుంచి 14.98 కోట్ల కిలోమీటర్ల దూరంలో ఉన్న సూర్యుడి కిరణాల ప్రయాణ వేగం ఒక సెకనుకు 3 లక్షల కిలోమీటర్లు, అవి భూమిని చేరడానికి పట్టే కాలాన్ని 8 నిమిషాలుగా అంచనా కట్టారు ఖగోళ శాస్త్రవేత్తలు. ఇక్కడ భారతీయులు పరమ పవిత్ర గ్రంథంగా భావించే రామాయణంలోని ఓ విషయాన్ని చెప్పుకోవాలి. బాల్యంలో హనుమంతుడు నారింజ రంగులోని సూర్యుణ్ని చూసి పండు అనుకుని, తిందామనే ఉద్దేశంతో అక్కడికి ఎగిరి వెళ్లాడట. అందుకోసం ఆయన వెళ్లిన దూరాన్ని, 'యుగ సహస్ర యోజన పరభాను' అని తులసీదాస్ హనుమాన్ చాలీసాలో చెబుతారు. దీన్ని లెక్క కడితే 'యుగం.. 12000 ఏళ్లు, సహస్రం.. 1000, యోజనం.. 8 మైళ్లు, మైలు 1.6 కిలోమీటర్లు వెరసి దాదాపు 15 కోట్ల కిలోమీటర్లు. ఇది 'భూమి నుంచి సూర్యుడికి ఉన్న దూరం 14.98 కోట్ల కిలోమీటర్లు' అని శాస్త్రవేత్తలు చెబుతున్న లెక్కకు అటూ ఇటుగా సరిపోతుంది.

## నెలకో సూర్యుడు

సనాతన హైందవ సంప్రదాయంలో సూర్యోపాసనకు ప్రత్యేక స్థానముంది. పంచాయతనాల్లో సౌరం ఒక ఆరాధనా పద్ధతి. అందులో సూర్యుడే ప్రధాన దేవత.

'నమస్సవిత్రే జగదేకచక్షుషే జగత్ప్రసూతి స్థితినాశహేతవే
త్రయీమయాయ త్రిగుణాత్మధారిణే విరించి నారాయణ శంకరాత్మనే'


'జగత్తుకు నీవే కన్ను. సృష్టి స్థితి లయలకు కారకుడివి. సత్వ రజో తమో గుణాలూ నీలోనే ఉంటాయి. బ్రహ్మ విష్ణు మహేశ్వరుల సమైక్య మూర్తీ నమోస్తుతే' అంటూ ప్రార్థిస్తాం. భానుడు త్రిమూర్తుల సమైక్య రూపం కాబట్టే ప్రభాతంలో బ్రహ్మగా, మధ్యాహ్నం వేళ శివ స్వరూపుడిగా, సాయం సంధ్యలో విష్ణు రూపుడిగా కొలుస్తాం. భవిష్య, మార్కండేయ, బ్రహ్మాండ, విష్ణు పురాణాల్లో సూర్యమండల వర్ణన అద్భుతంగా ఉంటుంది. రామాయణ, మహాభారతాల్లో అనేక చోట్ల సూర్యుడి ప్రస్తావన కనిపిస్తుంది. ప్రశ్న, తైత్తరీయ, ఛాందోగ్య, బృహదారణ్యకాది ఉపనిషత్తులూ ఆయన్ను అమిత బలవంతుడిగా చూపించాయి. అసలు వేదమంతా కలుపుకొంటే సూర్యమండలమే. సూర్యుడి జననానికి సంబంధించి పురాణేతిహాసాల్లో పలు రకాల కథలు ఉన్నాయి. బ్రహ్మపురాణం ప్రకారం కశ్యప ప్రజాపతి, అదితి దంపతులకు సూర్యుడు జన్మించాడు. తల్లి కడుపులో ఉండగా సూర్యుడి వేడి వల్ల గర్భం విచ్ఛిన్నమవుతుంది. దైవానుగ్రహంతో ఆ గర్భం నుంచే సూర్యుడు ప్రభవించాడంటారు. అందుకే సూర్యుడిని మృతాండుడు, మార్తాండుడు అనే పేర్లతో పిలుస్తారు. సూర్యుడు ఒక్కడిగా కనిపించినా ఆయన చుట్టూ పెద్ద పరివారమే ఉంటుంది. ఏడు విభిన్న గణాలు ఉంటాయందులో. అందులో ద్వాదశ ఆదిత్యులు కూడా ఉన్నారు. మహాభారతం ప్రకారం.. వీళ్లంతా కశ్యప, అదితి సంతానమే. వీరి పేర్లు ధాత, మిత్ర, అర్యమ, ఇంద్ర, వరుణ, అంశు, భగ, వివస్వంత, పూష, సవిత, త్వష్ట, విష్ణు. వీళ్లు పన్నెండు మాసాల్లో సూర్యుడి శక్తిని పన్నెండు రకాలుగా భూమికి అందిస్తారు. ఇక మిగిలిన ఆరు గణాలు అప్సరస, రుషి, అసుర, సర్ప, యక్ష, గంధర్వులు. మొత్తంగా ఒక్కో సూర్యుడితో కలిసి వీళ్ల గణాల నుంచి ఒక్కొక్కరు ఒక్కో నెలను పరిపాలిస్తారు. ఆ కారణంగానే మాసాలు మారుతున్న కొద్దీ ప్రకృతితో మన అనుభూతీ విభిన్నంగా ఉంటుంది.

## సీతమ్మ మనసుకు మందు

పవళించే భువనాలను తన పావన కిరణ స్పర్శతో మేలు కొలుపుతాడు భానుడు. ఆయన సరిగ్గా కనిపించని రోజు శరీరాన్ని బద్ధకం ఆవరిస్తుంది. రోజులపాటు భానుడి ప్రతాపం తగ్గిందా అది కుంగుబాటుగానూ మారుతుంది. అమెరికాలాంటి దేశాల్లో చలికాలంలో ప్రతి 10 మందిలో నలుగురిని మానసికమైన దిగులు ఆవరిస్తున్నదని అమెరికన్ సైకియాట్రీ అసోసియేషన్ ఒక అధ్యయనంలో వెల్లడించింది. అంతేకాదు తీవ్రమైన కుంగుబాటు, బైపోలార్ డిజార్డర్‌లాంటి సమస్యల బారిన పడుతున్న వారి సంఖ్యా తక్కువేం కాదు. ఐరోపా దేశాల్లోనూ ఈ సమస్య పెద్ద స్థాయిలోనే కనిపిస్తుంది. సూర్యరశ్మి సరిగ్గా సోకకపోతే శరీరంలో మెలటోనిన్, సెరటోనిన్ హార్మోన్ల స్థాయుల్లో తేడా రావడమే దీనికి కారణం. ఇవి నిద్రను, మనసుని ప్రభావితం చేస్తాయి. ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు సూర్యరశ్మి లేదా అంతకు సమానమైన కాంతి కలిగిన ప్రత్యేక లైట్లతో దీనికి 'లైట్ థెరపీ' అనే చికిత్స చేస్తారు. మొత్తంగా చెప్పాలంటే మానసిక సమస్యలకూ సూర్యుడే మందు. ఈ విషయం రామాయణంలో సీత విషయంలోనూ కనిపిస్తుంది. సీతను క్షోభకు గురిచేయాలని భావిస్తాడు రావణుడు. రామలక్ష్మణుల మాయా తలలను తెచ్చి, యుద్ధంలో చంపానంటూ ఆమె ముందుంచుతాడు. వాటిని చూసి కంపించిపోతుంది సీత. తీవ్ర దుఃఖితురాలైన ఆమెతో అసలు నిజాన్ని చెబుతుంది విభీషణుడి కూతురు. అది అబద్ధమని తెలిసినా ఆమె దిగ్భ్రమ నుంచి బయటికి రాలేకపోతుంది. ఆ శోకం నుంచి విముక్తి పొందేందుకు ధ్యానంలోకి వెళుతుందామె. ప్రభాకరుడిని ఆశ్రయించు అంటూ మది నుంచి వచ్చిన సూచనతో సూర్యుడికి నమస్కారం చేస్తుంది. ఆ విధంగా కుంగుబాటు నుంచి బయటపడిందట. అంతేకాదు, అవసరమైనప్పుడు అనన్య సామాన్యమైన బలాన్నీ సూర్యుడు అందిస్తాడు. అజ్ఞాత వాసంలో ఉన్నప్పుడు ద్రౌపదిని చూసి మోహిస్తాడు కీచకుడు. ఏదో ఒక సాకుతో తన మందిరానికి రప్పించుకుంటాడు. అక్కడికి వెళ్లవలసిన తప్పని పరిస్థితి ఏర్పడ్డప్పుడు సూర్యుడికి నమస్కారం చేసుకుంటుంది ద్రౌపది. అప్పుడు తన గణాల్లోంచి ఓ రాక్షసుడిని ఆమె వెంట అదృశ్య రూపంలో పంపుతాడు ప్రత్యక్ష నారాయణుడు. అంతే కీచకుడు ద్రౌపది చేయి పట్టుకోగానే చప్పున దూరి తన పని పూర్తిచేస్తాడు. మహా బలవంతుడిగా పేరున్న కీచకుడు కూడా ద్రౌపది చేయి విదల్చగానే ఆమడదూరంలో ఎగిరిపడి, వణికి పోతాడు.

### సూర్యకాంతికీ బీఎంఐకీ సంబంధం

సూర్యకాంతికీ, మనం ఎత్తుకు-వయసుకు తగ్గ బరువు ఉండటానికీ సంబంధం ఉందని కొన్ని అధ్యయనాలు నిరూపిస్తున్నాయి. బాడీమాస్ ఇండెక్స్ (బీఎంఐ)గా పిలిచే ఇది చాలా కోణాల్లో మనం ఎండలో ఉండటం మీద ఆధారపడుతుంది. విటమిన్-డి అన్నది జీవక్రియ (మెటబాలిజం) బాగా జరగడానికి, తిన్న ఆహారంలోని క్యాలరీలు ఖర్చు అవ్వడానికి తోడ్పడుతుంది. విటమిన్-డి లోపం ఉన్న పిల్లల్లో జీవక్రియావేగం మందగించి ఊబకాయం తలెత్తుతున్నదట. మన శరీరంలోని లెప్టిన్ అనే హార్మోన్ ఆకలి లేదా, కడుపు నిండిన భావనలను నియంత్రిస్తుంది. ఇది సక్రమంగా విడుదలై పనిచేయడానికి సూర్యకాంతి సహకరిస్తుంది. ఉదయ, సాయంత్రాల్లో ఎండలో ఉండటం వల్ల బరువు నియంత్రణలో ఉండటం, గుండెజబ్బులు వచ్చే అవకాశం తగ్గడాన్ని జంతువుల మీద చేసిన వివిధ ప్రయోగాల్లో గుర్తించారు. రోగనిరోధక శక్తిని పెంచేందుకు సూర్యరశ్మి ఎంతగానో సహకరిస్తుంది. మెదడు ఏకాగ్రంగా పనిచేయడానికీ, మనసు ఆహ్లాదంగా ఉండటానికీ ఇదే కీలకం. శరీర గాయాలను మాన్పడంలోనూ ఎండ ప్రధాన పాత్ర పోషిస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఆస్తమాలాంటి ఎముక, శ్వాస సంబంధ వ్యాధుల నివారణకూ ఇది ఎంతగానో తోడ్పడుతుంది. ఇన్ఫెక్షన్లను దరిచేరనీయకుండా చేయడమే కాదు, మనలోని రకరకాల హార్మోన్లను నియంత్రణలో ఉంచేందుకూ ఇది మూలంగా పనిచేస్తుంది. అందుకే 'ఆరోగ్యం భాస్కరాధిచ్ఛేత్' అంటుంది శాస్త్రం. సూర్యుడు నమస్కార ప్రియుడు. ఆ కారణంగానే ఆరోగ్యం కోసం సూర్య నమస్కారాలను సూచిస్తుంది యోగ శాస్త్రం. సూర్య నమస్కారాలు మొత్తం 12 ఆసనాల సమాహారం. ఇందులో ప్రణామాసనంతో పాటు హస్త ఉత్థానాసనం, పాదహస్తాసనం, పర్వత, భుజంగాసనాల్లాంటివి ఉంటాయి. వీటన్నిటికీ ద్వాదశాదిత్యులకు సంబంధించిన మంత్రాలూ ఉంటాయి. అవి చదవడం, చదవకపోవడం అన్నది వ్యక్తిగత ఇష్టం. ఇక, ఉచ్ఛ్వాస నిశ్వాసలను సమన్వయం చేసుకుంటూ ఈ నమస్కారాలు చేయాలి. రక్తశుద్ధికి, రక్తప్రసరణ బాగా జరగడానికి, బరువు నియంత్రణలో ఉండటానికి, థైరాయిడ్, థైమస్‌లాంటి వివిధ గ్రంథులు సక్రమంగా పనిచేయడానికీ ఇవి బాగా ఉపకరిస్తాయి. వీటిలో



ఒక్కొక్క ఆసనానికీ ఒక్కొక్క ప్రయోజనం ఉంటుంది. ఉదాహరణకు చేతులు పైకెత్తి వెనక్కి వంగి చేసే హస్త ఉత్థానాసనం వల్ల వెన్ను బలంగా అవుతుంది, నడుము నొప్పులు రావు. అలాగే నడుము వంచి అరచేతులతో పాదాలను పట్టుకునే పాదహస్తాసనం వల్ల గుండెకు రక్తం బాగా సరఫరా అవుతుంది. మైగ్రెయిన్, బీపీలాంటివి నియంత్రణలో ఉంటాయి. పెరిగే పిల్లలు వీటిని సాధన చేస్తే శరీరం దృఢంగా తయారవుతుంది.

## అక్షయ మూర్తి


జగత్తుకు మూలకర్తా, పోషకుడూ అయిన సూర్యనారాయణ మూర్తి అనుగ్రహం అక్షయం. అది మనకు పురాణేతిహాసాల్లో పలు సందర్భాల్లో ప్రస్ఫుటం అవుతుంది. మహాభారతంలో పాండవుల వనవాస ఘట్టంలో అలాంటి కరుణామృత ధార దర్శనమిస్తుంది. కుంతీ పుత్రులు, పరివారంతో కలిసి అడవులకేగినప్పుడు వాళ్ల వెంట రుషి ముని గణం కూడా బయల్దేరుతుంది. 'అయ్యో నేనే రాజ్యాన్ని వదిలి, కుటుంబంతో కలిసి కానలకు పోతున్నాను. మేమంటే ఏదో కందమూలాలు తిని జీవిస్తాం. మిమ్మల్ని నేనెలా పోషించగలను. అయినా ఈ రాజ్యానికి రాజు దుర్యోధనుడు మీరు ఆయనతో ఉండాలి కదా' అంటాడు ధర్మరాజు. 'మాకు పదవులతో పనేం ఉంది. ధర్మం వెంటే ఉంటాం, ధర్మం గెలవడం కోసం తపస్సు చేస్తాం' అని వాళ్లూ పాండవులతో పాటు కదిలారు. ఆ సందర్భంలోనే ధర్మరాజు సూర్యుణ్ని ఉపాసిస్తాడు. ఆయన అవసరాన్ని గ్రహించి, అద్భుతాలకే అద్భుతం అయిన 'అక్షయ పాత్ర'ను ప్రసాదిస్తాడు భానుడు. ఏ పదార్థం ఎంత కావాలన్నా ఇస్తూ, వేల మంది ఆకలి తీర్చే ఆ అమృతభాండం ఆయన అపార కరుణకు నిదర్శనం. అంతెందుకు, రోజుకు పన్నెండు బారువుల బంగారాన్నిచ్చే 'శమంతక మణి'ని సత్రాజిత్తుకు వరంగా ఇచ్చిందీ ఆదిత్యుడే. అందుకే ఆయన అక్షయమూర్తి. ప్రత్యక్షనారాయణుడిని ఉపాసిస్తే జయం, అక్షయ శుభం కలుగుతుందన్నది వేదవాక్కు.

## ఆదిత్యహృదయం పుణ్యం సర్వశత్రువినాశనమ్
## జయావహం జపేన్నిత్యమక్షయం పరమం శివమ్

అంటుంది ఆదిత్య హృదయంలోని మరో శ్లోకం. శాస్త్ర పరంగా జయం అంటే%ౌ% ధర్మ, అర్థ, కామ, మోక్షాలన్నిటా సంపూర్ణత్వాన్ని పొందడం. అలాంటి విజయవంతమైన జీవితాన్ని ప్రసాదించమని ఆ ప్రత్యక్ష నారాయణుడిని ఈ పండుగ వాకిట వేడుకుందాం%ౌ% సూర్య నారాయణా వేద పారాయణా అంటూ మనస్ఫూర్తిగా పాడుకుందాం!


## తేజోమయం ఆదిత్య హృదయం

శ్రీరామచంద్రుడు రావణాసురుడితో యుద్ధంలో ఉన్నాడు. ఈయన అవతార పురుషుడైతే ఆయన తపోసంపన్నుడు. అనేక వరాలు పొందినవాడు. అందుకే, యుద్ధ సమయంలో దెబ్బ తిన్నా మళ్లీ మళ్లీ బలం పుంజుకుని తిరిగి వస్తున్నాడు. దీంతో సాక్షాత్తూ రామభద్రుడికే ఓసారి విపరీతమైన అలసట ఆవరించిందట. ఆ సమయంలోనే రాముణ్ని సమీపిస్తాడు అగస్త్య మహర్షి. 'రామచంద్రా! నీకు అమిత బలప్రదాయిని అయిన ఓ దివ్య స్తోత్రాన్ని ఉపదేశిస్తాను దానివల్ల యుద్ధంలో నువ్వు ఇట్టే విజయం సాధించగలవు' అంటూ ఉత్సాహపరుస్తాడు. అలా అగస్త్యుడు రాముడికి ఉపదేశించిన మంత్రమే, సూర్యగీతగా ప్రసిద్ధి చెందిన'ఆదిత్య హృదయం'. ఇందులో సూర్యుడి వైభవం ఉంటుంది. ఆయన ఈ సృష్టికి చేస్తున్న మేలు ఉంటుంది. సూర్యుడి నామాల ప్రస్తావన కనిపిస్తుంది. భానుణ్ని కొలవడం వల్ల ఎంతటి మహత్తర ప్రయోజనాలు లభిస్తాయన్న వివరమూ ఉంటుంది. అందులో ఒక శ్లోకం ఇలా చెబుతుంది సూర్యుడు సర్వదేవాత్మకుడు. ఆత్మ అనే పదానికి స్వరూపం, శరీరం అనే అర్థం కూడా ఉంది. అంటే సర్వదేవతలకూ స్వరూపం ఈయనే. అందరికీ ఆత్మ ఇతడు. తేజస్వి అనే పదానికి కాంతి అనే కాదు, బీజశక్తి అనే అర్థం కూడా ఉంది. అంతమంది దేవతల ఏకీకృత రూపమైన ఈ పరమాత్మ సర్వజగత్తునూ తనలో దాగి ఉన్న బీజాలతో వ్యాప్తి చేస్తున్నాడు. రశ్మిభావనః అంటే రశ్ములను కలిగించువాడు. రశ్మి%ౌ% అంటే అన్నప్రదాత. రశ్ములు అంటే సర్వ జీవులనూ పోషించే సూర్య కిరణ శక్తులు. అవి పై నుంచి కిందకి వస్తూ ప్రతి జీవిలోకీ ప్రవేశిస్తాయి. సూర్య రశ్ములను ప్రకృతి అంతా పొందుతుంది. సూర్యుడి వెలుగు తగలగానే అప్పటివరకూ మొగ్గలుగా ఉన్నవి పువ్వులుగా విచ్చుకుంటాయి. పక్షులు గూళ్లు వదులుతాయి. పర్వతాలు, ఇతర జడ పదార్థాలు, చెట్లూ పుట్టలూ వాటి వాటి ధర్మానుసారం రశ్ముల్ని తీసుకుంటాయి. మనిషి శరీరం ఒకలా స్వీకరిస్తుంది. అన్ని దిక్కులా వ్యాపించి ఉండే ఈ కిరణాల నుంచి వసువులు మొదలైన దేవతలు కూడా ఆహారాన్ని స్వీకరిస్తున్నారు. ఈ రశ్ములు ప్రతి జీవిలోకీ ప్రవేశిస్తాయి. దేవతల ఆహారమేమిటో వారికి, మన ఆహారం మనకు, జంతువుల ఆహారం జంతువులకు%ౌ% ఆయనే ఇస్తున్నాడు. కాబట్టి ఆయన తేజస్వీ రశ్మిభావనః. ఆ సూర్యుడే తన చుట్టూ వ్యాపించి ఉన్న దేవ అసుర గణాలతో, ఆయన కిరణాల ద్వారా ఈ భూమిని పాలిస్తున్నాడు. ఇందులో సూర్యుడు పరమేశ్వరుడు ఎలా అయ్యాడో చెప్పారు. ఇక, ఈ స్తోత్రాన్ని పారాయణం చేయడం వల్ల శుభాలకే శుభం జరుగుతుంది. దీర్ఘాయుష్షు, సంపద, బ్రహ్మ వర్చస్సు.. కలుగుతాయి. ఇది శోక వినాశిని, శత్రు నాశిని అని చెబుతాడు అగస్త్య మహర్షి. ఆయన మాట ప్రకారం రాముడు దీన్ని విని పఠనం చేశాడు. ఒకే ఒక్క దెబ్బలో రావణున్ని పడగొట్టి అఖండ విజయాన్ని సాధించాడు. అంతటి శక్తిమంతమైనది కాబట్టే సూర్య ఉపాసనా సంప్రదాయంలో దీనికి విశిష్ట స్థానముంది.



# ఘనం.. పీవీ వనం

## నేచురల్ ఆస్పిరిన్!



నోరూరించే దానిమ్మ పండు అందరికీ తెలిసిందే. పూతకొచ్చిన కాలంలో దానిమ్మ పొద ఎంతో అందంగా ఉంటుంది. ఈ పండు ఎరుపు, పసుపు రంగులు మిళితమై ఆకర్షణీయంగా కనిపిస్తుంది. అనేక సంప్రదాయ ఆచారాల్లో, ఔషధాల్లో దానిమ్మ పండు వినియోగిస్తున్నారు. మత విశ్వాసాల్లో ఇది సంపదకు చిహ్నం. సీమంతం వేడుకలో గర్భిణిని ఆశీర్వదించే ముత్తైదువలు అయిదు రకాల పండ్లతో ఒడినింపుతారు. వాటిలో దానిమ్మ పండు మొదటిది. ప్రాచీన కాలంలో నేటి ఇరాన్, ఉత్తర భారత భూభాగాల్లో దానిమ్మ పండేది. ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు విస్తరించిందీ చెట్టు. సమశీతోష్ణ వాతావరణంలో, వర్షపాతం తక్కువగా ఉండే ప్రాంతాల్లోనూ ఎదుగుతుంది. ప్రపంచంలో అయిదు వందల పేర్లతో దానిమ్మ చెట్లున్నాయి. పొద ఎత్తు, పూలు, కాయ పరిమాణం, రంగు, రుచిని బట్టి ఒకే రకమైన దానిమ్మకు అనేక పేర్లున్నాయి. ఇందులో గింజలు గట్టిగా ఉండేవి, మెత్తగా ఉండేవి, అతి పుల్లగా ఉండేవి, కెంపు, తెలుపు, లేత ఆకుపచ్చలో ఉండే రకరకాల దానిమ్మలు ఉన్నాయి. ఇవి 11 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత కంటే తక్కువ ఉష్ణోగ్రతను తట్టుకుని పెరుగుతాయి. మన దేశంలో దోల్కా, కంధారి, స్పానిష్ రూబీ, గణేష్, ఆలంది దానిమ్మ పండ్లు పండుతున్నాయి. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. శరీరంలోని కణాలను ధ్వంసం చేసే ఫ్రీరాడికల్స్ ప్రభావాన్ని ఇవి నివారిస్తాయి. దానిమ్మ రసానికి రక్తాన్ని పలుచన చేసే గుణం ఉంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. అందువల్ల రక్తనాళాల్లో సరఫరా వేగవంతమవుతుంది. గుండెపోటు ప్రమాదాన్ని నివారిస్తుంది. అందుకే దానిమ్మ ఫలాన్ని 'నేచురల్ ఆస్పిరిన్' అని పిలుస్తారు. రోజూ అర కప్పు దానిమ్మ రసం తాగితే గుండె జబ్బులు రావు. నొప్పులు తగ్గించడానికీ, దగ్గు, మూత్రాశయ వ్యాధులు, జీర్ణాశయ సమస్యలు, క్యాన్సర్ నివారణకు దానిమ్మ తోడ్పడుతుంది. ఆకలిని పుట్టిస్తుంది. పూలతో కూడా ఔషధాలను తయారు చేస్తారు. దానిమ్మ తొక్కను అద్దకం కుటీర పరిశ్రమల్లో రంగుల తయారీ కోసం ఉపయోగిస్తారు. దానిమ్మ కాయ, తొక్క నుంచి తీసిన ద్రావణం కీటక నాశినిగా ఉపయోగపడుతుంది.

# మన చుట్టూ పరిసరాల్లో పెరిగే ఈ మొక్క కనబడితే వెంటనే ఇంటికి తెచ్చుకోండి ఎందుకంటే



దవనం మొక్క గురించి అందరికీ తెలిసిందే. దీన్ని చాలా మంది తమ ఇంటి పెరట్లో పెంచుతారు. ఈ మొక్క ఆకులను పువ్వుల దండల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. దవనం ఆకులు అద్భుతమైన సువాసనను అందిస్తాయి. అందుకనే ఈ మొక్క ఆకులను పూల దండల్లో వాడుతుంటారు. అయితే దవనం మొక్క ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఈ ఆకులను ఆయుర్వేద, యునాని వైద్య విధానంలో పలు ఔషధాలను తయారు చేసేందుకు ఉపయోగిస్తారు. ఇక దవనం ఆకుల నుంచి ప్రత్యేకంగా నూనెను తయారు చేస్తారు. ఇది అద్భుతమైన సువాసనను అందిస్తుంది. ఈ నూనె వాడితో మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. దవనం నూనె వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి..

దవనం మొక్క అనేక ఔషధగుణాలను కలిగి ఉంటుంది. దీన్ని ఆధ్యాత్మిక పరంగా కూడా ఉపయోగిస్తారు. ఆయుర్వేదం, యునాని వైద్యంలోనూ దవనం మొక్కకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ మొక్క ఆకుల నుంచి తీసి నూనె అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దవనం నూనెను సవాసన కోసం ఉపయోగిస్తారు. ఈ నూనెను వాసన పీలుస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. రాత్రి పూట ఈ మొక్క ఆకుల వాసన లేదా నూనె వాసనను పీలిస్తే మైండ్ రిలాక్స్ అయి చక్కగా నిద్ర పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. నిద్ర సమస్యలను తగ్గించడంలో దవనం నూనె లేదా ఆకులు అద్భుతంగా పనిచేస్తాయి.

### చర్మ సమస్యలకు..

శరీరంపై వచ్చే దురదలు, దద్దుర్లను తగ్గించడంలోనూ దవనం నూనె అద్భుతంగా పనిచేస్తుంది. సమస్య చోట ఈ నూనెను రాస్తుంటే ఫలితం ఉంటుంది.

# ఉప్పల్ స్టేడియం వెళ్తున్నారా

## ట్రాఫిక్ చిక్కుల్లో పడకుండా ఉండాలంటే

## ఈ జాగ్రత్తలు తప్పనిసరి!



హైదరాబాద్‌లో నేడు ఐపీఎల్ ఫీవర్ మొదలైంది. ఉప్పల్ రాజీవ్ గాంధీ స్టేడియంలో జరిగే భారీ మ్యాచ్ కోసం క్రికెట్ ఫ్యాన్స్ భారీగా తరలివచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఉప్పల్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. క్రికెట్ అభిమానులతో పాటు స్థానిక ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ మళ్లింపులు చేపట్టారు. ట్రాఫిక్ చిక్కుల్లో పడకుండా ఉండాలంటే ప్రయాణికులు తమ ప్రయాణాన్ని కాస్త ముందుగానే ప్లాన్ చేసుకోవడం ఉత్తమం. ఉప్పల్ స్టేడియం వైపు వెళ్లే దారుల్లో వాహనాలు భారీగా నిలిచిపోయే అవకాశం ఉంది. ముఖ్యంగా స్టేడియం గేట్లు, ప్రధాన జంక్షన్ల దగ్గర ట్రాఫిక్ జామ్ అయ్యే ఛాన్స్ ఉంది. అందుకే, ఇబ్బంది లేని ప్రయాణం కోసం మెట్రో రైలును వాడాలని అధికారులు సూచిస్తున్నారు. మెట్రోలో వెళ్లడం వల్ల పార్కింగ్ వెతుక్కునే తలనొప్పి ఉండదు. ఎండ వేడి నుంచి, ట్రాఫిక్ రద్దీ నుంచి తప్పించుకోవాలంటే పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వాడటమే మేలు. మ్యాచ్ రద్దీని తట్టుకోవాలంటే కాస్త ముందుగానే బయలుదేరడం మంచిది. ఉప్పల్ పరిసరాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఇవే.. ఆదివారం మధ్యాహ్నం నుంచే కీలక ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు అమల్లోకి వస్తాయి. మల్లాపూర్ నుంచి వచ్చే భారీ వాహనాలను ఉప్పల్ మెయిన్ రోడ్డులోకి అనుమతించరు. తార్నాక వైపు నుంచి వచ్చే వారు తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలి. చిన్న కార్లు ఉన్నవారు కేటాయించిన పార్కింగ్ స్థలాల్లోనే వాహనాలను నిలపాలి. దీనివల్ల ప్రధాన రోడ్లపై ట్రాఫిక్ జామ్ కాకుండా ఉంటుంది. స్థానిక నివాసితులు కూడా తమ సమయాన్ని ఆదా చేసుకునేందుకు వేరే రూట్లలో వెళ్లడం మంచిది. స్టేడియం పరిసరాల్లోని ప్రతి ప్రాంతం కూడలి వద్ద అదనపు పోలీసు బలగాలను మోహరించారు. స్థానిక ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా వీరు వాహనాల రాకపోకలను పర్యవేక్షిస్తారు. స్టేడియం దగ్గర సాధారణ ప్రజల కోసం పార్కింగ్ సౌకర్యం చాలా పరిమితంగా ఉంది. అందుకే సొంత వాహనాల కంటే హైదరాబాద్ మెట్రో సర్వీసులను వాడుకోవాలని అధికారులు గట్టిగా సిఫార్సు చేస్తున్నారు. మెట్రో ద్వారా స్టేడియం ఎంట్రీ గేట్ల వరకు వేగంగా చేరుకోవచ్చు. అత్యవసర సేవల వాహనాలకు దారి క్లియర్ గా ఉండేందుకే ఈ ఏర్పాట్లు చేశారు. రవాణా విభాగం వివరాలు హైదరాబాద్ మెట్రో క్రికెట్ ఫ్యాన్స్ కోసం అర్ధరాత్రి దాటాక కూడా చివరి రైలు అందుబాటులో ఉంటుంది. ప్రత్యేక ఖాౡజ బస్సులు నగరం నలుమూలల నుంచి నేడు భారీ సంఖ్యలో బస్సులు నడుపుతున్నారు. నిషేధిత ప్రాంతాలు మల్లాపూర్, తార్నాక, రామంతాపూర్ స్టేడియం రూట్లు. స్టేడియానికి వచ్చే అభిమానులు లోపలికి తీసుకెళ్లకూడని వస్తువుల గురించి ముందే తెలుసుకోవాలి. పవర్ బ్యాంకులు, పెద్ద బ్యాగులను లోపలికి అనుమతించరు. ఇంటి నుంచి బయలుదేరే ముందే మీ టికెట్ వివరాలను ఒకసారి చెక్ చేసుకోండి. సెక్యూరిటీ చెకింగ్ వేగంగా పూర్తి కావాలంటే కాస్త ముందుగానే స్టేడియానికి చేరుకోవడం మంచిది. మ్యాచ్ మొదలవ్వడానికి కొన్ని గంటల ముందే గేట్లు తెరుస్తారు. ఫ్యాన్స్‌ను సురక్షితంగా వారి సీట్ల వరకు పంపేందుకు సెక్యూరిటీ సిబ్బంది అందుబాటులో ఉంటారు. ప్రయాణం సాఫీగా సాగాలంటే ఈ చిట్కాలు పాటించండి ఐపీఎల్ మ్యాచ్ దృష్ట్యా హైదరాబాద్ మెట్రో రైళ్ల ఫ్రీక్వెన్సీని పెంచింది. మ్యాచ్ ముగిసిన తర్వాత ఫ్యాన్స్ క్షేమంగా ఇంటికి వెళ్లేందుకు వీలుగా అర్ధరాత్రి దాటాక కూడా రైళ్లు నడుస్తాయి. అలాగే కూడా నగరం నలుమూలల నుంచి డజన్ల కొద్దీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. భారీ రద్దీని తట్టుకోవాలంటే పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వాడటమే స్మార్ట్ ఐడియా. దీనివల్ల ట్రాఫిక్ ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా మ్యాచ్ ఎంజాయ్ చేయవచ్చు. మ్యాచ్ రోజుల్లో క్యాబ్ బుక్ చేసుకోవడం జేబుకు చిల్లు పెట్టవచ్చు. డిమాండ్ ఎక్కువగా ఉండటంతో ఛార్జీలు రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. పైగా డ్రైవర్ల కోసం గంటల తరబడి వేచి చూడాల్సి వస్తుంది. అదే మెట్రో అయితే తక్కువ ఖర్చుతో, వేగంగా గమ్యస్థానానికి చేరుకోవచ్చు. ఈ చిన్న నిర్ణయం మీ వీకెండ్ బడ్జెట్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది. డబ్బు ఆదా చేస్తూ ఆటను ఎంజాయ్ చేయడం ఎప్పుడూ మంచిదే కదా! ఫ్యాన్స్ భద్రతే తమకు మొదటి ప్రాధాన్యత అని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. ట్రాఫిక్ కష్టాలు లేకుండా అభిమానులు మ్యాచ్‌ను ఎంజాయ్ చేయాలని వారు కోరుతున్నారు. పాదచారులు రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, సూచించారు. పార్కింగ్ చేసిన వాహనాల్లో విలువైన వస్తువులను ఉంచవద్దు. ఈ ఈవెంట్‌ను గ్రాండ్ సక్సెస్ చేయాలని అధికారులు కోరారు. నగరంలో క్రికెట్ సందడి పీక్స్‌కు చేరింది. మ్యాచ్ ఎంత థ్రిల్లింగ్‌గా ఉన్నా, మీ ప్రయాణం మాత్రం ఇబ్బందికరంగా ఉండకూడదు. ట్రాఫిక్ జామ్ చిక్కులు లేకుండా ఉండాలంటే మెట్రోను ఆశ్రయించండి. ముందస్తు ప్లానింగ్‌తో ట్రాఫిక్ టెన్షన్ వదిలేసి, మీ ఫేవరెట్ టీమ్‌ను ఉత్సాహంగా సపోర్ట్ చేయండి. ఈ ఆదివారం హైదరాబాద్ ట్రాఫిక్ ఫ్లో సాఫీగా సాగేలా అందరం సహకరిద్దాం.

# మళ్లీ మొదలయ్యే యుద్ధంపై ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన





ఇరాన్ పంపిన 14 సూత్రాల శాంతి ప్రతిపాదనపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో అందిన ఈ ప్రతిపాదనలో సంఘర్షణ నివారణ, హార్ముజ్ జలసంధి నిర్వహణ వంటి అంశాలు ఉన్నప్పటికీ, ఇరాన్ గత దశాబ్దాలుగా చేసిన పనులకు తగిన మూల్యం చెల్లించలేదని ట్రంప్ అభిప్రాయపడ్డారు. ఈ ప్రతిపాదన ఆమోదయోగ్యం కాకపోవచ్చని ఆయన తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ద్వారా సూచనప్రాయంగా తెలిపారు. ఒకవేళ ఇరాన్ ఏదైనా దుందుడుకు చర్యకు పాల్పడితే.. ఆ దేశంపై కఠినమైన సైనిక చర్య తీసుకునే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ఫిబ్రవరిలో ప్రారంభమైన యుద్ధం ఏప్రిల్ నుండి కొంత విరామం తీసుకున్నప్పటికీ, ఇప్పుడు ఇరాన్ సైనిక అధికారులు మళ్ళీ ఘర్షణలు మొదలయ్యే అవకాశం ఉందని చెబుతుండటం అంతర్జాతీయ సమాజాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. అదే సమయంలో అటు ఇరాన్ లోపల ఆర్థిక పరిస్థితి దారుణంగా తయారైంది. చమురు ఎగుమతులు నిలిచిపోవడం, అమెరికా ఆంక్షల వల్ల ద్రవ్యోల్బణం 50 శాతానికి పైగా పెరిగింది. ప్రజలు తమ వద్ద ఉన్న బంగారం, డాలర్ల వంటి పొదుపులతో ప్రస్తుతానికి నెట్టుకొస్తున్నా, అవి అయిపోయిన తర్వాత దేశం ఆర్థికంగా కుప్పకూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హార్ముజ్ జలసంధిపై పట్టు బిగించడం ద్వారా ప్రపంచ మార్కెట్‌లోకి వచ్చే చమురు సరఫరాను ఇరాన్ అడ్డుకుంటోంది, దీనివల్ల చమురు ధరలు యుద్ధానికి ముందు కంటే 50 శాతం అదనంగా పెరిగాయి. ఈ జలమార్గం గుండా వెళ్లే నౌకల నుండి టోల్ వసూలు చేసి, ఆ నిధులను సైనిక మౌలిక సదుపాయాల కోసం వాడాలని ఇరాన్ పార్లమెంట్ భావిస్తోంది. మళ్లీ క్యూబాపై యుద్ధాన్ని ప్రకటించిన ట్రంప్.. ఇరాన్ యుద్ధం ముగియక ముందే ప్రపంచానికి మరో ఆందోళన.. మరోవైపు లెబనాన్ సరిహద్దుల్లో ఇజ్రాయెల్- హిజ్బుల్లా మధ్య దాడులు ఆగడం లేదు. కాల్పుల విరమణ ప్రయత్నాలు జరుగుతున్నా, ఇజ్రాయెల్ సైన్యం దక్షిణ లెబనాన్ లోని గ్రామాలను ఖాళీ చేయమని హెచ్చరిస్తూ వైమానిక దాడులను కొనసాగిస్తోంది. ఈ దాడుల్లో మతపరమైన భవనాలు, కాన్వెంట్లు కూడా దెబ్బతింటున్నాయని స్వచ్ఛంద సంస్థలు పేర్కొంటున్నాయి. అటు వాషింగ్టన్‌లో కూడా ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలపై రాజకీయంగా చర్చ జరుగుతోంది. యుద్ధం కోసం కాంగ్రెస్ ఆమోదం తీసుకోవడంలో ట్రంప్ జాప్యం చేస్తున్నారని ప్రతిపక్ష డెమోక్రాట్లు విమర్శిస్తున్నారు. ఈ విధంగా అటు యుద్ధ క్షేత్రంలోనూ, ఇటు దౌత్య మరియు ఆర్థిక రంగాలలోనూ అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. కాగా సంఘర్షణను ముగించేందుకు ముందుకు తెచ్చిన 9 పాయింట్ల ప్రతిపాదనలకు ప్రతిస్పందనగా 14 పాయింట్లతో కొత్త శాంతి ప్రణాళికను సమర్పించింది. ఈ ప్రతిపాదనలో, ౹ావమ్ఖఅశీఅ సహా మొత్తం ప్రాంతంలో యుద్ధాన్ని పూర్తిగా నిలిపివేయాలని టెహ్రాన్ స్పష్టం చేసింది. అమెరికా సూచించిన తాత్కాలిక కాల్పుల విరమణను ఇరాన్ తిరస్కరించింది. దాని బదులుగా, 30 రోజుల్లోపే శాశ్వతంగా యుద్ధం ముగిసేలా సమగ్ర ఒప్పందం కావాలని డిమాండ్ చేసింది. అలాగే భవిష్యత్తులో తమపై ఎలాంటి దాడులు జరగకుండా స్పష్టమైన భద్రతా హామీలు ఇవ్వాలని కోరింది. ఇదే సమయంలో, సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న అమెరికా బలగాలను ఉపసంహరించుకోవాలని కూడా ఇరాన్ డిమాండ్ చేసింది. విదేశాల్లో నిలిపివేసిన తమ ఆస్తులను విడుదల చేయాలని, తమపై విధించిన ఆర్థిక ఆంక్షలను ఎత్తివేయాలని ప్రతిపాదనల్లో పేర్కొంది. యుద్ధం వల్ల కలిగిన నష్టానికి పరిహారం చెల్లించాలని కూడా ఇరాన్ తన ప్రతిపాదనలో స్పష్టం చేసింది.

# 17 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణం స్టాక్ మార్కెట్లోకి దూసుకొస్తున్న పీఆర్ దిగ్గజం!



వ్యాల్యూ 360 కమ్యూనికేషన్స్ స్టాక్ మార్కెట్ ప్రయాణం ఈ సోమవారం, మే 4 నుంచి ప్రారంభం కానుంది. ఈ సంస్థ తన ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ ను చీూజు జుఎవతీస్త్రవ ప్లాట్‌ఫామ్‌పై లాంచ్ చేస్తోంది. ఢిల్లీలో ఒక చిన్న సంస్థగా ప్రస్థానాన్ని మొదలుపెట్టిన 17 ఏళ్ల తర్వాత, ఈ స్థాయికి చేరుకోవడం విశేషం. భారత స్టాక్ మార్కెట్‌లో ఒక సర్వీస్ బేస్డ్ కంపెనీ ఇలా పబ్లిక్ ఇష్యూకి రావడం చాలా అరుదైన విషయమని చెప్పాలి. ఎటువంటి బయటి పెట్టుబడులు లేకుండా ఎదిగిన ఈ సంస్థ, నేడు భారతదేశంలోనే అగ్రగామి పబ్లిక్ రిలేషన్స్ పవర్‌హౌస్‌గా అవతరించింది. వ్యవస్థాపకులు కునాల్ కిషోర్, గౌరవ్ పాత్ర మొదటి నుంచి ఈ సంస్థను ఎంతో దార్శనికతతో నడిపించారు. సర్వీస్ రంగంలోని కంపెనీలు కూడా భారీ సంపదను సృష్టించగలవని వీరు నిరూపించారు. ఒక చిన్న ఆఫీసు నుంచి మొదలైన వీరి ప్రయాణం నేడు ఎంతోమంది ప్రాంతీయ పారిశ్రామికవేత్తలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. వ్యాల్యూ 360 ఐపీఓ: కీలక వివరాలు ఇవే.. వ్యాపార విస్తరణ, మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ఈ లిస్టింగ్ ద్వారా నిధులను సేకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. సాధారణంగా పీఆర్ ఏజెన్సీలు స్టాక్ మార్కెట్‌లోకి రావడం చాలా అరుదని మార్కెట్ నిపుణులు గమనిస్తున్నారు. ఢిల్లీ ప్రాంతంలోని ఇతర సర్వీస్ స్టార్టప్‌లకు ఇది ఒక కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేస్తోంది. బలమైన ఆర్థిక రికార్డుతో ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లను ఆకర్షించాలని కంపెనీ భావిస్తోంది. రిటైల్ ఇన్వెస్టర్లు లాట్ సైజువివరాలను జాగ్రత్తగా గమనించాలి. చిన్న ఇన్వెస్టర్లు కూడా ఈ ఐపీఓలో పాల్గొనేలా ప్రతి లాట్‌లో నిర్ణీత సంఖ్యలో షేర్లను కేటాయించారు. అయితే, బిడ్ దాఖలు చేసే ముందు రిస్క్ ఫ్యాక్టర్లను కూడా క్షుణ్ణంగా పరిశీలించడం ముఖ్యం. కంపెనీ చరిత్రపై సరైన రీసెర్చ్ చేయడం వల్ల ఇన్వెస్టర్లు సరైన నిర్ణయం తీసుకోగలుగుతారు. ౹ాంజవతీఅంవఎవత్ ఇన్వెస్టర్లు ఐపీఓ టైమ్‌లైన్, ప్రైస్ లిమిట్స్ గురించి తెలుసుకోవడం చాలా అవసరం. ఈ వారం సబ్‌స్క్రైబ్ చేసుకోవాలనుకునే వారి కోసం ముఖ్యమైన తేదీలు, ఇష్యూ స్ట్రక్చర్ కింద ఇవ్వబడ్డాయి. సబ్‌స్క్రిప్షన్ విండో ఓపెన్ అయ్యేలోపు ఇన్వెస్టర్లు తమ డీమ్యాట్ ఖాతాలను సిద్ధం చేసుకోవడం మంచిది. ఈవెంట్ వివరాలు ముఖ్య సమాచారం ఐపీఓ ప్రారంభ తేదీ మే 4, 2026 లిస్టింగ్ ఎక్స్ఛేంజ్ చీూజు జుఎవతీస్త్రవ బిజినెస్ మోడల్ పీఆర్ మరియు కమ్యూనికేషన్స్ ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీ, ఇండియా స్థాపించిన సంవత్సరం 2009 కేవలం అంకెలే కాదు, ఈ ఐపీఓ ఎంతోమంది నమ్మకమైన ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపనుంది. కంపెనీలో ఈక్విటీ కలిగిన పాత ఉద్యోగులకు లిస్టింగ్ ద్వారా మంచి లాభాలు చేకూరనున్నాయి. వారి కష్టానికి ఇది ఒక గొప్ప బహుమతి అని చెప్పవచ్చు. కార్పొరేట్ విజయాల్లో ఉద్యోగులకు కూడా భాగస్వామ్యం ఉంటుందనే విషయాన్ని ఈ వ్యాల్యూ 360 స్టోరీ చాటిచెబుతోంది. వ్యాల్యూ 360 కమ్యూనికేషన్స్ వృద్ధి వ్యూహం ఐపీఓ ద్వారా సేకరించిన నిధులను డిజిటల్ టూల్స్ అప్‌గ్రేడ్ చేయడానికి ఉపయోగించాలని మేనేజ్‌మెంట్ ప్లాన్ చేస్తోంది. సాంప్రదాయ కమ్యూనికేషన్ పద్ధతులకు అత్యాధునిక టెక్నాలజీని జోడించాలని వారు భావిస్తున్నారు. గ్లోబల్ మీడియా రంగంలో పోటీని తట్టుకుని, దీర్ఘకాలిక వృద్ధిని సాధించడానికి ఈ పెట్టుబడులు ఎంతో కీలకం. లిస్టింగ్ తర్వాత కూడా డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌పైనే కంపెనీ ప్రధానంగా దృష్టి సారించనుంది. ఈ పరిణామం ఇతర చిన్న ఏజెన్సీలకు కూడా స్ఫూర్తినిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. స్పెషలైజ్డ్ సర్వీస్ మోడల్‌తో కూడా అద్భుతమైన ఆర్థిక వృద్ధిని సాధించవచ్చని ఇది నిరూపించింది. ఢిల్లీకి చెందిన ఈ సంస్థ తన రంగంలోని ఇతర కంపెనీలకు ఒక గట్టి పోటీని ఇస్తోంది. ఈ ఐపీఓ విజయవంతమైతే, భారతదేశంలో మరిన్ని ప్రొఫెషనల్ సర్వీస్ కంపెనీలు లిస్టింగ్ అయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం భారత మార్కెట్‌లో ఉన్న సానుకూల వాతావరణం ఈ ఐపీఓకు కలిసొచ్చే అంశం. ఎమర్జింగ్ ప్లాట్‌ఫామ్‌లు చిన్న కంపెనీలకు పెద్ద ఎత్తున గుర్తింపునిస్తున్నాయి. వ్యాల్యూ 360 కూడా స్పష్టమైన రోడ్‌మ్యాప్‌తో ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుంటోంది. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్టింగ్ అవ్వడం వల్ల కంపెనీ బ్రాండ్ వాల్యూ మరింత పెరగనుంది. బిడ్డింగ్ ప్రారంభం కావడంతో అందరి దృష్టి ఇప్పుడు మార్కెట్ డిమాండ్, లిస్టింగ్ గెయిన్స్‌పైనే ఉంది. దాదాపు రెండు దశాబ్దాల కష్టానికి దక్కిన ఫలితంగా ఈ ఐపీఓను చూడవచ్చు. ఇన్వెస్టర్లు, ఉద్యోగులు అందరూ ట్రేడింగ్ బెల్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ సర్వీస్ జెయింట్‌కు మార్కెట్ నుంచి ఎలాంటి స్పందన వస్తుందో చూడాలి.

# కాగ్నిజెంట్ సంచలన నిర్ణయం 4,000 మందిపై వేటు

## 20,000 మందికి బంపర్ ఆఫర్!




ప్రముఖ ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్ తన ఉద్యోగుల వ్యవస్థలో భారీ మార్పులకు శ్రీకారం చుట్టింది. సుమారు 3,500 నుంచి 4,000 మంది మిడ్-లెవల్ ఉద్యోగులపై వేటు వేస్తూనే, మరోవైపు భారత్‌లో 20,000 మంది ఫ్రెషర్లను నియమించుకోవాలని ప్లాన్ చేస్తోంది. భారత ఐటీ రంగంలో వస్తున్న పెను మార్పులకు ఇది నిదర్శనం. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా టెక్కీలు తక్షణమే సిద్ధం కావాల్సిన అవసరం ఉంది. తక్కువ ఖర్చుతో కూడిన యువ శక్తిని పెంచుకోవడమే ఈ వ్యూహం వెనుక ఉన్న అసలు ఉద్దేశం. ఖర్చులను తగ్గించుకుంటూ, వేగంగా వృద్ధి చెందుతున్న డిజిటల్ విభాగాలపై దృష్టి సారించాలని కంపెనీ భావిస్తోంది. ప్రపంచ ఆర్థిక అనిశ్చితి మధ్య లాభాలను పెంచుకోవడానికి ఈ పునర్వ్యవస్థీకరణ దోహదపడుతుంది. ఈ కీలక మార్పులన్నింటికీ భారత్ ప్రధాన కేంద్రంగా ఉంది. తమ కెరీర్ భద్రతపై ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. కాగ్నిజెంట్ తీసుకున్న ఈ నిర్ణయాలు ఇతర ఐటీ కంపెనీల నియామక ప్రక్రియలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. కాగ్నిజెంట్ లేఆఫ్స్.. ఫ్రెషర్ల నియామక వ్యూహం ఇదే! ప్రస్తుతం కంపెనీలో జరుగుతున్న మార్పుల వల్ల మిడ్-లెవల్ మేనేజర్లపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా చాలా ఉద్యోగాలు ఆటోమేట్ అవుతున్నాయి లేదా వాటి అవసరం లేకుండా పోతోంది. ఇది కేవలం కాగ్నిజెంట్‌కే పరిమితం కాలేదు, మొత్తం ఐటీ రంగాన్నే కుదిపేస్తోంది. గ్లోబల్ మార్కెట్‌లో పోటీని తట్టుకోవాలంటే ఇలాంటి వ్యూహాత్మక మార్పులు తప్పవని కంపెనీ భావిస్తోంది. దీనివల్ల జనరేటివ్ ఏఐ వంటి భవిష్యత్ టెక్నాలజీలపై పెట్టుబడి పెట్టే అవకాశం లభిస్తుంది. 20,000 మంది ఫ్రెషర్లను తీసుకోవాలనే నిర్ణయం యువ ప్రతిభకు పెద్దపీట వేస్తోంది. అనుభవజ్ఞులైన వారితో పోలిస్తే ఫ్రెషర్ల వల్ల కంపెనీకి ఖర్చు తగ్గుతుంది. పనితీరును మెరుగుపరుస్తూనే ఖర్చులను నియంత్రించడానికి ఈ 'టాలెంట్ పిరమిడ్' పద్ధతి ఉపయోగపడుతుంది. త్వరలోనే భారత్‌లో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ పుంజుకునే అవకాశం ఉంది. గ్రాడ్యుయేట్లు ఇప్పటికే ఈ అవకాశాల కోసం సిద్ధమవుతున్నారు. ౹ాశీషవతీవస దీఎ భారత ఐటీ ఉద్యోగాలు, జీతాల పెంపుపై ప్రభావం భారత ఐటీ హబ్‌లలో లాటరల్ హైరింగ్ (అనుభవజ్ఞుల నియామకం) గణనీయంగా తగ్గుతోంది. కంపెనీలు కొత్త ప్రాజెక్టుల కోసం అంతర్గత ప్రతిభను, ఫ్రెషర్లను ఎక్కువగా నమ్ముకుంటున్నాయి. ఈ మార్పు వల్ల ప్రస్తుత ఉద్యోగుల జీతాల పెంపు, వేరియబుల్ పేపై ప్రభావం పడవచ్చు. బెంచ్ పీరియడ్‌లో ఉన్న వారి సంఖ్యను తగ్గించేందుకు కంపెనీలు కఠినంగా వ్యవహరిస్తున్నాయి. ఈ క్లిష్ట సమయంలో ఉద్యోగం కాపాడుకోవాలంటే మెరుగైన పనితీరు కనబరచడం తప్పనిసరి. ప్రస్తుత ఐటీ రంగంలో ఎంట్రీ లెవల్, మిడ్-లెవల్ ఉద్యోగాల మధ్య స్పష్టమైన వ్యత్యాసం కనిపిస్తోంది. కాగ్నిజెంట్ ప్రాధాన్యతలు ఎలా మారుతున్నాయో కింది డేటా ద్వారా తెలుసుకోవచ్చు. భవిష్యత్ వృద్ధి కోసం సంస్థను మరింత పటిష్ఠంగా మార్చడమే ఈ వ్యూహం లక్ష్యం. సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నవారు ఈ గణాంకాలను గమనించడం చాలా ముఖ్యం. ఉద్యోగుల విభాగం ప్రణాళిక ప్రధాన లక్ష్యం మిడ్-లెవల్ ఉద్యోగాలు 4,000 ఉద్యోగాల తొలగింపు లాభాల పెంపు (మార్జిన్ ఇంప్రూవ్‌మెంట్) ఫ్రెషర్లు 20,000 మంది నియామకం పిరమిడ్ ఆప్టిమైజేషన్ ప్రధాన కేంద్రం ఇండియన్ సర్వీస్ హబ్స్ ఖర్చుల నియంత్రణ ఈ మార్పులకు ప్రధాన కారణం ఏఐ ఆధారిత ఆటోమేషన్. జనరేటివ్ ఏఐ రంగంలో ముందంజలో ఉండటానికి కాగ్నిజెంట్ భారీగా పెట్టుబడులు పెడుతోంది. పనులు ఆటోమేట్ అవుతుండటంతో, పాత పద్ధతుల్లో చేసే ఉద్యోగాల అవసరం తగ్గుతోంది. ఈ టెక్నాలజీ విప్లవం ఐటీ కంపెనీల పనితీరును మార్చేస్తోంది. మార్కెట్‌లో నిలదొక్కుకోవాలంటే ఉద్యోగులు ఏఐ టూల్స్‌ను వాడటం నేర్చుకోవాలి. టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి ఇతర ఐటీ దిగ్గజాలు కూడా ఈ ట్రెండ్‌ను గమనిస్తున్నాయి. కేవలం ఉద్యోగుల సంఖ్యను పెంచుకుంటూ పోవడం కంటే, ప్రతి ఉద్యోగి ఉత్పాదకత పెంచడంపైనే కంపెనీలు దృష్టి పెడుతున్నాయి. రాబోయే రోజుల్లో ఐటీ రంగంలో పోటీ ఇలాగే ఉండబోతోంది. పాత నియామక పద్ధతుల స్థానంలో నైపుణ్యం ఆధారిత నియామకాలు వస్తున్నాయి. భారత ఐటీ ఉద్యోగాల భవిష్యత్తు.. బెంచ్ మేనేజ్‌మెంట్ వేరియబుల్ పే విషయంలో టెక్కీల్లో ఆందోళన నెలకొంది. టెక్నాలజీపై పెట్టుబడుల కోసం తమ ప్రయోజనాలను తగ్గిస్తారేమోనని చాలామంది భయపడుతున్నారు. అయితే, దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం ఈ మార్పులు తప్పవని కంపెనీ అంటోంది. బెంచ్ మేనేజ్‌మెంట్ ఇప్పుడు సీనియర్ లీడర్లకు సవాలుగా మారింది. ఖాళీగా ఉండే సమయాన్ని తగ్గించడం ద్వారా సంస్థ ఆర్థిక స్థితిని మెరుగుపరచాలని చూస్తున్నారు. అనుభవజ్ఞులైన ఉద్యోగులు కొత్త టెక్నాలజీల్లో నైపుణ్యం పెంచుకోవాలని కంపెనీ సూచిస్తోంది. ఈ గడ్డు కాలాన్ని అధిగమించాలంటే అప్‌స్కిల్లింగ్ ఒక్కటే మార్గం. ఏఐ టూల్స్‌పై పట్టు సాధించిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుంది. ఇప్పుడు జాబ్ మార్కెట్ చాలా సెలెక్టివ్‌గా మారింది. నిరంతరం నేర్చుకోవడం అనేది ఇప్పుడు ఆప్షన్ కాదు, కెరీర్‌లో ఎదగడానికి అది ఒక అవసరం. భారత ఐటీ రంగంలో వస్తున్న మార్పులు పనితీరును మెరుగుపరిచే దిశగా సాగుతున్నాయి. కాగ్నిజెంట్ ప్లాన్ ఒకవైపు నాయకత్వ స్థాయిలో మార్పులు చేస్తూనే, మరోవైపు ఫ్రెషర్లకు భారీగా అవకాశాలు కల్పిస్తోంది. మిడ్-లెవల్ ఉద్యోగులకు ఇది కష్టకాలమే అయినా, ఫ్రెషర్లకు మాత్రం ఇది ఒక మంచి అవకాశం. మారుతున్న కాలానికి అనుగుణంగా మారడమే విజయానికి సూత్రం. ఐటీ రంగం ఇప్పుడు సరికొత్త ఆవిష్కరణలు, పొదుపు మంత్రంతో ముందుకు సాగుతోంది.

# సొంతింటి కల ఇక భారమేనా

## తెలంగాణలో భారీగా పెరగనున్న ఆస్తుల రిజిస్ట్రేషన్ ధరలు!





తెలంగాణ ప్రభుత్వం ఈ వారం నుంచే ఆస్తుల రిజిస్ట్రేషన్ విలువలను పెంచేందుకు సిద్ధమైంది. ఈ నిర్ణయం హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల జిల్లాల్లో ఇళ్లు కొనేవారిపై భారీ ప్రభావం చూపనుంది. స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల లెక్కింపునకు మార్కెట్ విలువే ప్రాతిపదిక కావడంతో, ఇకపై ఆస్తుల కొనుగోలు ఖర్చు గణనీయంగా పెరగనుంది.నివాస, వాణిజ్య, వ్యవసాయ భూములకు సంబంధించి కొత్త ధరల పట్టికను అధికారులు ఇప్పటికే ఖరారు చేశారు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని ప్రైమ్ ఏరియాల్లో ప్రభుత్వ ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని సమాచారం. గత కొన్నేళ్లుగా నగరంలో రియల్ ఎస్టేట్ రంగం శరవేగంగా వృద్ధి చెందడమే ఈ మార్పునకు ప్రధాన కారణం. ప్రస్తుతం చాలా ప్రాంతాల్లో మార్కెట్ ధరలు ప్రభుత్వ ధరల కంటే ఎంతో ఎక్కువగా ఉన్నాయి.హైదరాబాద్ రియల్ ఎస్టేట్: పెరగనున్న మార్కెట్ విలువలుసాధారణంగా మార్కెట్ ధరలకు అనుగుణంగా ప్రభుత్వ రేట్లను సవరించడం సహజం. దీనివల్ల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పెరిగి, రాష్ట్రవ్యాప్తంగా మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాలకు నిధులు సమకూరుతాయి. అయితే, సొంతింటి కల కంటున్న మధ్యతరగతి ప్రజలపై ఇది నేరుగా ఆర్థిక భారాన్ని మోపుతుంది.ఆస్తి విలువ ఆధారంగానే స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులను శాతాల్లో లెక్కిస్తారు. మార్కెట్ విలువ కేవలం ఐదు శాతం పెరిగినా, జేబు నుంచి అదనంగా వేల రూపాయలు చెల్లించాల్సి వస్తుంది. కోటి రూపాయల విలువైన ఆస్తిపై ఈ పెంపు లక్షల్లో ఉండే అవకాశం ఉంది. ఈ మార్పుల నేపథ్యంలో రాష్ట్ర రాజధాని పరిధిలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద జనం రద్దీ ఒక్కసారిగా పెరిగింది.పెరిగిన రద్దీని తట్టుకోవడానికి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అదనపు సమయం పనిచేస్తున్నాయి. కొత్త ధరలు అమలులోకి రాకముందే రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకోవాలని కొనుగోలుదారులు ఆరాటపడుతున్నారు. బిల్డర్లు కూడా తమ క్లయింట్లను త్వరగా పేమెంట్స్ పూర్తి చేయాలని కోరుతున్నారు. మే మొదటి వారం రియల్ ఎస్టేట్ లావాదేవీలకు అత్యంత కీలకంగా మారింది.కొనుగోలుదారులపై రిజిస్ట్రేషన్ విలువల పెంపు ప్రభావంఈ పెంపు కేవలం రిజిస్ట్రేషన్ ఖర్చులకే పరిమితం కాదు. ఇది హోమ్ లోన్ మొత్తం, నెలవారీ ఈఎంఐలపై కూడా ప్రభావం చూపుతుంది. సాధారణంగా బ్యాంకులు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువ ఆధారంగానే లోన్ ఇస్తాయి. బేస్ వాల్యూ పెరగడం వల్ల లోన్ అవసరాలు కూడా పెరుగుతాయి.గచ్చిబౌలి, మాదాపూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రాంతాల్లో ధరలు ఎప్పుడో ఆకాశాన్ని తాకాయని, ఈ సవరణ ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉందని నిపుణులు చెబుతున్నారు. ప్రభుత్వం రెండేళ్ల క్రితమే ఈ రేట్లను సవరించింది. తాజా అప్‌డేట్‌తో ప్రభుత్వ ఆదాయం ప్రస్తుత మార్కెట్ ట్రెండ్స్‌కు అనుగుణంగా మారుతుంది.కొనుగోలుదారులు తమ బడ్జెట్‌ను మరోసారి లెక్కించుకోవడం మంచిది. పెరిగిన రిజిస్ట్రేషన్ ఖర్చుల గురించి లీగల్ ఎక్స్‌పర్ట్స్ లేదా బిల్డర్లను సంప్రదించి స్పష్టత తెచ్చుకోవాలి. కొత్త స్లాబ్ రేట్లపై అవగాహన ఉంటేనే సరైన ఆర్థిక నిర్ణయం తీసుకోగలరు.ధరల పెంపు వల్ల లావాదేవీలు తాత్కాలికంగా తగ్గే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, హైదరాబాద్‌లో ఐటీ నిపుణుల నుంచి ఇళ్లకు ఉన్న డిమాండ్ ఏమాత్రం తగ్గలేదు. దీర్ఘకాలంలో ఆస్తి విలువ పెరగడం వల్ల ఈ ప్రారంభ ఖర్చులు పెద్ద సమస్య కాకపోవచ్చు. దీనికి సంబంధించి అధికారిక నోటిఫికేషన్లు త్వరలోనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు చేరనున్నాయి.




## ఆకట్టుకుంటున్న 'సతీ లీలావతి' ట్రైలర్

మెగా కోడలు లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'సతీ లీలావతి' ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. చాలా కాలం తర్వాత లావణ్య లీడ్ రోల్‌లో కనిపిస్తున్న ఈ చిత్రానికి 'భీమిలీ కబడ్డీ జట్టు', 'హమీ' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాల దర్శకుడు తాతినేని సత్య దర్శకత్వం వహించారు. 'శాకుంతలం' ఫేమ్ మలయాళ నటుడు దేవ్ మోహన్ ఇందులో హీరోగా నటించగా, భార్యాభర్తల మధ్య జరిగే సరదా గొడవలు, ఎమోషన్స్‌ను మేళవించి ఒక పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా దీనిని తెరకెక్కించారు. ఈ సినిమాను మే 8, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ ముహూర్తం ఖరారు చేసింది.

## మైండ్ గేమ్‌తో వస్తున్న పృథ్వీరాజ్ సుకుమారన్.. ఆకట్టుకుంటున్న 'ఐ నోబడీ' టీజర్




మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్, టాలెంటెడ్ నటి పార్వతి తిరువోతు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం (ఐ, నోబడీ). 'రోషాక్' వంటి ప్రయోగాత్మక చిత్రంతో మెప్పించిన దర్శకుడు నిసామ్ బషీర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అఫీషియల్ టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ టీజర్ చూస్తుంటే, సినిమా కథాంశం ఒక వ్యక్తి తన అస్తిత్వం కోసం చేసే పోరాటం లేదా రహస్యం చుట్టూ తిరుగుతుందని అర్థమవుతోంది. ఒక సాధారణ ఉద్యోగి అనుకోకుండా కొన్ని క్లిష్ట పరిస్థితుల్లో చిక్కుకుంటాడు. ఆ ప్రమాదం నుండి తనను తాను కాపాడుకుంటూనే, తన కుటుంబాన్ని ఎలా రక్షించుకున్నాడు అనేదే ఈ చిత్ర ప్రధాన కథాంశంగా కనిపిస్తోంది. ఇందులో పృథ్వీరాజ్ సరికొత్త లుక్, పార్వతి నటన సినిమాపై భారీ అంచనాలను పెంచుతున్నాయి. వీరిద్దరి కాంబినేషన్ ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలవనుంది. జేక్స్ బిజోయ్ అందించిన నేపథ్య సంగీతం  టీజర్‌కు ప్రాణం పోసింది. ప్రతి సన్నివేశాన్ని తన మ్యూజిక్‌తో ఆయన ఎంతో ఉత్కంఠభరితంగా మలిచారు.




## వరుస యాక్షన్ చిత్రాలతో గోపిచంద్ దూకుడు..

### మరో యాక్షన్ డ్రామాకి రెడీ..!

టాలీవుడ్ యాక్షన్ హీరో గోపీచంద్ ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా ఉన్నాడు. కెరీర్‌లో మరోసారి జోరు పెంచిన ఆయన, కొత్త కథలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు. ప్రస్తుతం ఆయన దర్శకుడు సంకల్ప్ రెడ్డి తెరకెక్కిస్తున్న 'భరతవర్ష' చిత్రంలో నటిస్తున్నారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా దృశ్యాలకు మంచి స్పందన లభించింది. ఈ చిత్రంలో గోపీచంద్ తన రూపాన్ని పూర్తిగా మార్చుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇదే సమయంలో, నూతన దర్శకుడు కుమార్ సాయి తో మరో చిత్రానికి కూడా ఆయన అంగీకరించారు. ఈ సినిమా చిత్రీకరణలో ఎక్కువ భాగం విదేశాల్లో జరగనుంది. సీనియర్ నిర్మాత బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక తాజాగా గోపీచంద్ తన జాబితాలో మరో యాక్షన్ కథను చేర్చాడు. ప్రముఖ స్టంట్ మాస్టర్ వెంకట్ ఈ సినిమా ద్వారా దర్శకుడిగా పరిచయం కానున్నారు. యాక్షన్ ప్రధానంగా సాగే ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు సామ్ సీఎస్ సంగీతం అందించనున్నారు. పలువురు ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈ ప్రాజెక్టులో భాగమవుతున్నారు. ఈ కొత్త సినిమా ప్రారంభోత్సవం మే 3న హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా జరగనుంది. త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది. ప్రస్తుతం చేతిలో ఉన్న చిత్రాలను పూర్తి చేసిన తర్వాత, గోపీచంద్ ఈ కొత్త యాక్షన్ చిత్ర షూటింగ్‌లో పాల్గొననున్నారు.


## 94 ఏళ్ల వయసులో సింగీతం శ్రీనివాసరావు అద్భుతం.. ఆకట్టుకుంటున్న 'సింగ్ గీతం' టీజర్!




భారతీయ సినీ చరిత్రలో అద్భుత ప్రయోగాలు చేసిన దిగ్గజ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు, 94 ఏళ్ల వయసులో మళ్ళీ మెగాఫోన్ పట్టి సరికొత్త మ్యాజిక్ చేసేందుకు సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వం వహించడమే కాకుండా కీలక పాత్రలో నటించిన చిత్రం 'సింగ్ గీతం'. ఈ సినిమా టీజర్‌ను తాజాగా చిత్ర యూనిట్ విడుదల చేసింది. 'కల్కి 2898 ఏడి' దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ చిత్రానికి సమర్పకుడిగా వ్యవహరిస్తుండటం విశేషం. టీజర్ చూస్తుంటే ఒక వైవిధ్యమైన కథాంశంతో, సంగీత ప్రాధాన్యత ఉన్న చిత్రంగా ఇది కనిపిస్తోంది. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ దేవి శ్రీ ప్రసాద్ (డిఎస్పీ) ఈ చిత్రానికి అద్భుతమైన నేపథ్య సంగీతాన్ని అందించారు. జూన్ 11వ తేదీన ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ వయసులో కూడా ఆయనలోని ఉత్సాహం చూసి సినీ ప్రముఖులు మరియు అభిమానులు ఆశ్చర్యపోతున్నారు.

## తిరుపతి ఘటనపై రష్మీ ఆగ్రహం..

### ట్రోలింగ్‌పై గట్టి కౌంటర్ ఇచ్చిన జబర్ధస్త్ యాంకరమ్మ



బుల్లితెర, వెండితెరపై తనదైన గుర్తింపు తెచ్చుకున్న రష్మీ గౌతమ్ మరోసారి జంతువులపై తనకున్న ప్రేమను చాటుకున్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై తరచుగా స్పందించే రష్మీ, ముఖ్యంగా మూగజీవాల సంరక్షణ విషయంలో ఎప్పుడూ ముందుంటారు. తాజాగా తిరుపతిలో జరిగిన ఒక ఘటనపై ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పెద్ద చర్చకు దారితీశాయి.ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో డీజిల్ కొరత సమస్యపై నిరసనల నేపథ్యంలో తిరుపతిలో ఒక ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎద్దుల బండిపై ఆటోను, దానిపై కొంతమంది వ్యక్తులను ఎక్కించి ఎద్దులతో లాగించిన ఘటన జరిగింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, రష్మీ గౌతమ్ తీవ్రంగా స్పందించారు. నిరసన పేరుతో మూగజీవాలపై ఇంత భారం మోపడం క్రూరత్వమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇలాంటి చర్యలు చేసే వారు తమ కర్మ ఫలితాన్ని అనుభవిస్తారు" అంటూ ఘాటుగా హెచ్చరించారు. అలాగే ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. రష్మీ వ్యాఖ్యలపై కొంతమంది సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు దిగారు. గతంలో ఆమె నటించిన సినిమాలను ప్రస్తావిస్తూ వ్యక్తిగత విమర్శలు చేశారు.

## ఫ్యాన్స్ దగ్గర ఎక్కువ డబ్బులు తీసుకోవడం తప్పు..

### టికెట్ రేట్లపై రవిబాబు సంచలన వ్యాఖ్యలు!



వైవిధ్యమైన చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే దర్శకుడు రవిబాబు, సినిమా టికెట్ల ధరలు, ఫ్యాన్స్ షోల గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన స్వీయ దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం రేజర్ ఈ చిత్రం మే 08న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు రవిబాబు. అయితే ఈ ప్రమోషన్స్‌లో భాగంగా ఫస్ట్ డే ఫస్ట్ షోకి టాలీవుడ్‌లో టికెట్ రేట్లు పెంచడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సినిమా విడుదలైన మొదటి రోజు థియేటర్లకు వచ్చే ఫ్యాన్స్ దగ్గర ఎక్కువ డబ్బులు వసూలు చేయడం చాలా తప్పని తెలిపిన రవిబాబు మొదటి రోజు అభిమానులకు సినిమాను ఉచితంగా చూపించాలని అన్నారు. అభిమాన హీరో సినిమాను భుజాన వేసుకుని మోసేది వారే. అటువంటి వారిపై అదనపు భారం వేయడం సరికాదు అంటూ రవిబాబు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పెద్ద సినిమాల విడుదల సమయంలో టికెట్ ధరలు పెంచడం వల్ల సామాన్య అభిమానులు ఇబ్బంది పడుతున్నారని, దీనిని మార్చాలని ఆయన సూచించారు.



## హారర్ థ్రిల్లర్‌గా నవీన్ చంద్ర 'పోలీస్ కంప్లైంట్'

వరలక్ష్మి శరత్‌కుమార్, నవీన్ చంద్ర వంటి ప్రతిభావంతులైన నటీనటుల కాంబినేషన్‌లో రూపొందుతున్న సరికొత్త చిత్రం 'పోలీస్ కంప్లైంట్' మే 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. సంజీవ్ మేగోటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా హారర్ మరియు యాక్షన్ థ్రిల్లర్ అంశాల కలబోతగా రూపొందడం విశేషం. ఎంఎస్‌కే ప్రమిద శ్రీ ఫిలిమ్స్ బ్యానర్‌పై బాలకృష్ణ మహారాణా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా చిత్ర బృందం ఒక ఆసక్తికరమైన అప్‌డేట్‌ను ఇచ్చింది. చిత్రంలో కీలక పాత్ర పోషించిన నటుడు కృష్ణసాయి పుట్టినరోజును పురస్కరించుకుని, దివంగత సూపర్ స్టార్ కృష్ణపై చిత్రీకరించిన ఒక ప్రత్యేక గీతాన్ని విడుదల చేశారు. ఈ పాట ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సినిమాపై అంచనాలను పెంచుతోంది. దర్శకుడు సంజీవ్ మేగోటి ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించారు. 'చైన్ రియాక్షన్ ఆఫ్ కర్మ' అనే వైవిధ్యమైన కాన్సెప్ట్ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా సాగుతూనే, ప్రేక్షకులకు వెన్నులో వణుకు పుట్టించే హారర్ ఎలిమెంట్స్ ఇందులో పుష్కలంగా ఉండబోతున్నాయి. గతంలో 'ఆదిపర్వం', 'రాఘవరెడ్డి', 'అఘోర' వంటి చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక శైలిని ఏర్పరుచుకున్న సంజీవ్ మేగోటి, ఈసారి పోలీస్ కంప్లైంట్ సినిమాతో మరోసారి మ్యాజిక్ చేయడానికి సిద్ధమయ్యారు. ఈ చిత్రంలోని ప్రధాన ఆకర్షణ నటీనటుల ఎంపిక. వరలక్ష్మి శరత్‌కుమార్ తన పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో సరికొత్త షేడ్స్ చూపించనుండగా, వెర్సటైల్ హీరో నవీన్ చంద్ర ఒక విభిన్నమైన రోల్‌లో మెరవబోతున్నారు. వీరిద్దరి మధ్య సాగే డ్రామా సినిమాకు ప్రధాన బలంగా నిలవనుంది. కేవలం ప్రధాన జంట మాత్రమే కాకుండా, ఈ చిత్రంలో ఏకంగా 52 మంది సీనియర్ ఆర్టిస్టులు నటించడం విశేషం. రాగిణి ద్వివేది, ఆదిత్య ఓం, రవిశంకర్, శ్రీనివాస్ రెడ్డి, సప్తగిరి, శరత్ లోహితశ్వ, జెమినీ సురేష్ వంటి అనుభవజ్ఞులైన నటులు కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. భారీ తారాగణం ఉండటం వల్ల సినిమాలోని ప్రతి సన్నివేశం చాలా గ్రాండ్‌గా, పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని తెలుస్తోంది. సాంకేతిక పరంగా కూడా ఈ చిత్రం ఉన్నత ప్రమాణాలతో రూపొందింది. ముగ్గురు సంగీత దర్శకులు ఆరోహణ సుధీంద్ర, సంజీవ్ మేగోటి మరియు సుధాకర్ మారియో ఈ చిత్రానికి బాణీలు సమకూర్చగా, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ బాధ్యతను స్వయంగా దర్శకుడే తీసుకున్నారు.


The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.